


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 26 నవంబర్ 2025 16 పేజీలు







## గ్రామపంచాయతీ ఎన్నికలకు మోగిన

# నగారా



- గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- అమల్లోకి ఎన్నికల కోడ్
- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- రేపటి నుంచి మొదటి విడత నామినేషన్ల స్వీకరణ
- డిసెంబర్ 11,14,17 తేదీలలో మూడు విడతలుగా పోలింగ్
- ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో ఎన్నికల అధికారుల ప్రకటనతో ఒకసారిగా ఎన్నికల వేడి రాజుకుంది. గత రెండు మూడు రోజులుగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేసిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయతీల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఖాయమని పోటీకి సిద్ధం కావాలని వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు నిర్ణయించుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో కూడా తలమునకులయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో మరోసారి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల హడావుడి ఆరంభమైంది.

## ఓట్ల పండుగ..!



దావతులతో హోరెత్తనున్న ఎన్నికలు..
కుల సంఘాలతో కూటములు..
తగ్గేదేలే అంటున్న మాజీ నాయకులు..

# సందడి షురూ

2లో

మేము సైతం అంటున్న యువ నాయకులు..
జనరల్ స్థానాల్లో తీవ్ర పోటి..
ఎంత ఖర్చైనా సర్పంచ్‌గా గెలిచి తీరాల్సిందే..
కొత్త రాజకీయ నాయకుల మనోభావాలు..

జిల్లాలో ఓట్ల పండుగ మొదలైంది. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పల్లెల్లో పండుగ వాతావరణం కొట్టిచ్చినట్టు కనిపిస్తుంది. జనరల్ రిజర్వుడు స్థానాల్లో తీవ్ర ఉత్కంఠ పోటీ ఆ గ్రామాల్లో కనిపిస్తుంది. గ్రామాల్లో రిజర్వేషన్లు మారినప్పటికీ మాజీ నాయకులు మాజీ సర్పంచులు కూడా మేము సైతం మళ్లీ పోటీలో అంటున్నారు. ఎటోచ్చి పల్లెలకు ఎన్నికల పండుగతో హుషారు వచ్చింది. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పండుగ అన్ని పండుగలకు భిన్నంగా వచ్చే పండుగ ఈసారి ఏడు సంవత్సరాల తర్వాత వచ్చింది ఇక తగ్గేదే అంటున్నా ఓటర్లు ఖర్చుకు వెనకాడమంటున్న నాయకులు ఎలాగైనా సర్పంచ్‌గా గెలిచి తీరాలనే పట్టుదలతో ఎంత ఖర్చుకైనా వెనకాడని నాయకులతో పల్లెల్లో ఓట్ల పండుగ హోరెత్తుతుంది.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

2లో




## సన్నగిల్లిన శానిటేషన్

వరంగల్ పెద్దాష్పత్రిలో లోపించిన పారిశుధ్యం..
ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులు..
రోగం వచ్చిందని వస్తే కొత్త రోగం అంటిస్తున్నారు..
ఎంజిఎం ఆస్పత్రిలో వ్యాప్తి చెందుతున్న దుర్గంధం..

వరంగల్ సిటీ ప్రభాతవార్త : ఉత్తర తెలంగాణాకు తలమాణికం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పత్రిలో పారిశుధ్యం వ్యవస్థ అస్త వ్యస్తంగా మారింది. రోగం వచ్చిందని తగ్గించుకోడానికి వస్తున్న పేద ప్రజలకు కొత్త రోగాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# భద్రతా వలయంలో కర్రిగుట్టలు




16లో

- భద్రతా వలయంలో కర్రిగుట్టలు
- నూతన బేస్ క్యాంపుల నిర్మాణం
- సులభతరం కానున్న సెర్చ్ ఆపరేషన్
- మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థకం..

ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త

చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురు లేని శక్తుగా ఏకచక్రాదిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్దంగా అడుగులు వేసింది.

### గ్రామపంచాయతీ

# ఎన్నికలకు మోగిన నగారా

**గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల**

**మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ**

**ఈనెల 27న మొదటి విడత నామినేషన్ల స్వీకరణ**

**డిసెంబర్ 11న మొదటి విడత పోలింగ్**

**ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**అమల్లోకి ఎన్నికల కోడ్**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో ఎన్నికల అధికారుల ప్రకటనతో ఒకసారిగా ఎన్నికల వేడి రాజుకుంది. గత రెండు మూడు రోజులుగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేసిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయతీల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఖాయమని పోటీకి సిద్ధం కావాలని వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు నిర్ణయించుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో కూడా తలమునకులయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో మరోసారి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల హడావుడి ఆరంభమైంది. మొదటి విడత నామినేషన్లను ఈనెల 27 నుంచి స్వీకరిస్తారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న జరుగుతుంది. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3న ప్రారంభమవుతుంది. డిసెంబర్ 14న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. మూడో విడత నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 6న ప్రారంభమవుతుంది. డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించి ఫలితాలను ప్రకటిస్తారు. అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా జరుగుతుంది. షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని ఎన్నికల సంఘం పేర్కొంది. వరంగల్ జిల్లాలో 11 మండలాలలో 317 గ్రామపంచాయతీలు, 2754 వార్డులు ఉన్నాయి. ములుగు జిల్లాలో 9 మండలాలలో 146 గ్రామపంచాయతీలు, 1290 వార్డులు ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలలో 482 గ్రామపంచాయతీలు 4110 వార్డులు ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలలో 248 గ్రామపంచాయతీలకు 2102 వార్డులు ఉన్నాయి. హనుమకొండ జిల్లాలో 12 మండలాలలో 210 గ్రామపంచాయతీలకు 1986 వార్డులు ఉన్నాయి. జనగామ జిల్లాలో 12 మండలాలలో 280 గ్రామపంచాయతీలు, 2534 వార్డులు ఉన్నాయి. ఈ గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు కూడా ఖరారు చేసిన సంగతి



తెలిసిందే. ఇక గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లను ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉండడంతో పోటీ చేసే రాజకీయ పార్టీల శ్రేణుల్లో కోలాహలం ప్రారంభమైంది. ముందుగా నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆ తర్వాత ఒక ఏకాభిప్రాయానికి వచ్చి విరమించుకునేవారు రంగం నుండి వైదొలిగి పార్టీ హై కమాండ్ నిర్ణయించినవారు పోటీలో నిలవనున్నారు. ఉమ్మడి జిల్లాలోని మొదటి , రెండవ, మూడవ విడతలో ఎన్ని గ్రామాలలో ఎన్నికలు నిర్వహించాలి అనే వివరాలు ముందే అధికారులు నిర్ణయించారు. అందుకు అనుగుణంగానే మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందిని కూడా ఇంతకుముందే నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. సమస్యాత్మక, అతి సమస్యత్మక గ్రామాలను కూడా గుర్తించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంత మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలో అందుకు అనుగుణంగా నిర్ణయించారు. ఓటర్ల జాబితాలు కూడా సిద్ధం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించటంతో మొదట విడత నామినేషన్ల స్వీకరణ కార్యక్రమ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నాయి. కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు నిలిచిపోయాయి. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. ప్రత్యేక అధికారులు కూడా నిధుల సమస్యతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల షెడ్యూలు ప్రకటనతో కొద్ది రోజుల్లో తమ ఇబ్బందులు తొలుగుతాయని అంటున్నారు. గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి రావలసిన మూడు వేల కోట్ల నిధులు నిలిచిపోయాయి. ఇక ఎన్నికలు జరుగుతే నిధులు విడుదల చేస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు కోడ్ అమలకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. ఇక తనిఖీలు ఆ ముమ్మరం చేయనున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోడ్ పకడ్బందీగా అమలు చేస్తామని అధికారులు అంటున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీల రిజర్వేషన్లలో, ఓటర్ల నమోదులో మహిళలే ముందు భాగంలో ఉన్నారు. ఇక నేటి నుంచి గ్రామాల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.



# సన్నగిల్లిన శానిటేషన్

**వరంగల్ పెద్దాస్పత్రిలో లోపించిన పారిశుధ్యం..**

**పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులు..**

**రోగం వచ్చిందని వస్తే కొత్త రోగం అంటిస్తున్నారు..**

**ఎంజిఎం ఆస్పత్రిలో వ్యాప్తి చెందుతున్న దుర్గంధం..**

**వరంగల్ సిటీ నవంబర్ 25 ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణాకు తలమాణికం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న మహాత్మా గాంధీ మెమోరి యల్ హాస్పత్రిలో పారిశుధ్యం వ్యవస్థ అస్త వ్యస్తంగా మారింది. రోగం వచ్చిందని తగ్గించుకోడానికి వస్తున్న పేద ప్రజలకు కొత్త రోగాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాల్సిన వార్డులు, పేషంట్ గదులు దుర్గంధంతో దర్శనం ఇస్తున్నాయి. పరిశుభ్రత విషయంలో వంద షరతులు విధించే వైద్యులకు పారిశుద్ధ లోపం కనిపించడం లేదు. రోగులను చూడడానికి వచ్చే సందర్శకులకు నానా రకాల నియమాలు విధించే సిబ్బంది, పాలనాధికారులకు దుర్గంధం కానరావడం లేదు.

## నిర్లక్ష్యం

పేద ప్రజలు వైద్యం కోసం ఎంజీఎంకు వస్తే దుర్గంధ భరిత వాతావరణం చవిచూడాల్సి వస్తుందని రోగులు రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. నిత్యం వందల మంది వస్తున్న ఆస్పత్రిలో డ్రైనేజీ వాటర్ పేరుకుపోయిన చెత్త మెడికల్ వేస్ట్ దర్శనమిస్తుందని చెబుతున్నారు. పేషంట్ ను చూడడానికి వస్తున్న సందర్శకులకు ఎన్నో రకాల నియమాలు చెబుతున్నారు తప్ప పారిశుద్ధంపై చొరవ తీసుకుంట లేరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో ఏ వార్డుకు వెళ్ళినా ఏ పేషెంట్ రూముకు వెళ్లినా దుర్గంధ భరిత వాతావరణం కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కింద విడుదలైన నిధులు ఏం చేస్తున్నారని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఎంజిఎం ఆసుపత్రిలో సానిటేషన్ పై ప్రత్యేక తీసుకోవాలని రోగులు రోగి బంధువులు సందర్శకులు కోరుతున్నారు.

## చెట్లకిందనే..

నిత్యం వందలాది మంది వచ్చి పోతున్న ఎంజిఎం ఆసుపత్రిలో చెట్ల కిందనే నిల్వ నీడ అవుతుందని సందర్శకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేషంట్ బంధువులు విశ్రాంతి తీసుకోడానికి మెట్ల కింద భోజనాలు చేయడానికి చెట్ల కింద కూర్చోవాల్సి వస్తుందని వాపోతున్నారు. ఏదో ఒకటి సర్దుకుపోదాం అనుకుంటే భరించలేని దుర్గంధ వాతావరణం వాసన వెదజిల్లుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఎంజిఎంను ప్రచారం కోసమే పర్యటిస్తున్నారు తప్ప పేద ప్రజల వసతులపై దృష్టి సారిస్తలేరని మండిపడుతున్నారు. శానిటేషన్, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు ఇంకా దేనికి ఉపయోగిస్తారని ప్రశ్నిస్తున్నారు. జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకొని సరైన వసతులు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఓట్ల పండుగ..!

మొదటిపేజీ తరువాయి

ఎన్నాళ్లో వేచిన పండుగ రానే వచ్చింది. ఇక బరిలో నిలవడమే గెలవడమే అంటున్న తాజా మాజీలు నూతన నాయకులు యువతరం.

**కుల సంఘాలతో కూటములు**

ఎన్నాళ్ళు ఎదురుచూసిన ఎలక్షన్ల పండుగ రానే వచ్చింది నోటిఫికేషన్ విడుదల అయిన మొదటి రోజునే నాయకులు కుల సంఘాల పెద్దలతో కూటములకు ప్రయత్నాలు మొదలు పెట్టేశారు. మద్దతుగా నిలిస్తే గెలిచాక ఎన్నో పనులు చేసి పెడతామంటూ చెబుతున్నారు. యువత ను విందులు వినోదాలలో ముంచెత్తడానికి సిద్ధమైనారు. నాయకుల గెలుపోటములలో కుల సంఘాలు యువత ముఖ్యపాత్ర పోషించే అవకాశం ఉంది. అందుకే యువతను మంచిగా చేసుకున్న పనిలో నాయకులు సిద్ధమైనారు. అన్ని గ్రామాలలో కుల సంఘాల నాయకులు తీర్మానాలతో ముకుమ్మడిగా ఎవరి వైపు మద్దతుగా నిలిస్తే వారి వైపే విజయం నిలుస్తుందని లెక్కలు వేస్తున్నారు. కొన్ని గ్రామాలలో మేజర్ గ్రామపంచాయతీలలో ఒకటి రెండు కుల సంఘాలు కలిస్తే వారు మద్దతు ఇచ్చిన అభ్యర్థి సర్పంచిగా ఎన్నికయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. అందుకే కుల సంఘాల మద్దతు ఎలాగైనా కూడగట్టాలని చెప్పి బరిలో నిలబడే అభ్యర్థులు ప్రణాళికలు రచిస్తున్నారు.

**మేము సైతం అంటున్న యువ నాయకులు**

ఈసారి ఎలక్షన్లు గత ఎలక్షన్లకు భిన్నంగా సాగే అవకాశం ఉన్నది అన్ని గ్రామాలలో యువ నాయకులు బరిలో నిలబడటానికి సిద్ధమైనారు మేము సైతం బరిలో ఉంటామంటూ ఖర్చు పెట్టకుండా గెలిచి చూపిస్తాం అంటున్నా యువత. గెలుపోటములు వెనుక ముందైతే పోటీలో నిలబడదాం. గెలిస్తే చరిత్ర ఓడితే అనుభవం ఎలాగైనా గ్రామలలో మార్పు తీసుకు రావాల్సిందే నమ్మించి మోసం చేసే నాయకులకు బుద్ధి చెప్పాల్సిందే నూతన ఉత్తేజంతో ప్రజలలో జ్ఞానోదయం కలిగించాలని ప్రయత్నం చేస్తున్న యువ నాయకుల కల ఫలిస్తుందా నాయకులగా గెలుస్తారా లీడర్లుగా నిలబడతారా లేదా రాజకీయాలలో తలపండిన నాయకుల ముందు తలవంచుతారా అనేది ఎన్నికల వరకు ఎదురు చూడాల్సిందే. ఏది ఏమైనా యువతరం ఈసారి రాజకీయాల్లోకి రావాలని యువతరాన్ని ఎన్నుకోవాలని అన్ని గ్రామాలలో ప్రజల మనోభావాలుగా ప్రచారం జరుగుతుంది.

**ఎంత ఖర్చు చేసైనా సర్పంచ్ గా గెలిచి తీరాల్సిందే**

గ్రామాలలో ఎన్నికల పండుగతో పోటీలో నిలబడే నాయకులు రాజకీయాలను వదలలేని తాజా మాజీలు ఎలాగైనా మళ్ళీ గెలవాలని గెలిచి తీరాలని గెలవడానికి ఎంత ఖర్చు కైనా వెనకాడబోమని తమ కార్యకర్తలతో ముచ్చటిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఇంతటి పోటీలో ఈసారి ఎన్నికలలో భారీ స్థాయిలో ఎన్నికల ఖర్చు ఉండే అవకాశం ఉందని నాయకులు ప్రజలు అంచనా వేస్తున్నారు. గతంలో ఒక్కో గ్రామంలో 10 లక్షల వరకు ఖర్చు చేస్తే ఈసారి అంతకు రెట్టింపు ఖర్చు చేయాల్సి వస్తుందని నాయకులు అంచనా వేసి అంత ఖర్చుకు కూడా సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ఎంత ఖర్చు అయినా ఎన్నికలలో వెనుకడుగు వేసేది లేదని ఏడు సంవత్సరాల తర్వాత వచ్చిన సర్పంచ్ ఎన్నికలలో గెలిచి సర్పంచ్ సీటు కైవసం చేసుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

**డబ్బు గెలుస్తుందా, మంచి గెలుస్తుందా అనుభవం గెలుస్తుందా**

మండలంలోని అన్ని గ్రామాలలో ఈ ఎన్నికలలో డబ్బు మద్యం ఏరులై పారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎంత ఖర్చు కైనా వెనకాడని నాయకులు ఎంత మద్యమైనా ఏరులైన పారించాలని మద్యంతో ఓటర్లను ఆకట్టుకోవాలని లేకుంటే డబ్బుతోనైనా ఓట్లు కొనయాలని, బహుమతులు ఇచ్చి అయినా తమ వైపు తిప్పుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కుల సంఘాలకు హామీలతో ఎంత డబ్బు అయినా ఖర్చు చేయడానికి వెనుకాడబోమని నాయకుల మనోభావంగా తెలుస్తోంది. మరోవైపు గ్రామాలలో కొందరు యువ నాయకులు తమ చేసిన మంచి పనులే తమను గెలిపిస్తాయని ఎలాంటి డబ్బు ఖర్చు చేయకుండా మద్యం పంపిణీ చేయకుండా పోటీలో ఉంటామని తెలుపుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు కోరుకున్న కోరికలను తీర్చి గ్రామాలకు వెలకట్టలేని మంచి చేసిన యువ నాయకులు బరిలో నిలబడాలని ప్రజల ఆకాంక్షగా తెలుపుతున్నారు. రాజకీయ అనుభవం గెలుస్తదా.. గ్రామాలలో సొంత డబ్బుతో ఖర్చు చేసిన మంచితనం గెలుస్తదా లేక మోసకారి హామీలతో గెలిచి మళ్ళీ మోసం చేయడానికి వచ్చే నాయకులు గెలుస్తారా ఎవరు గెలుస్తారు అని యువత గ్రామాలలో చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గ్రామానికి మంచి చేసే మంచి యువ నాయకులు పోటీలో నిలబడి గ్రామాల రూపురేఖలు మార్చాలని గ్రామ ప్రజల ఆకాంక్షగా కనిపిస్తుంది. నూతన రాజకీయ నాయకుల రంగ ప్రవేశం..ఎన్నో రోజుల నుండి ఎదురుచూసిన ఎన్నికలు రానే వచ్చాయి. ఇదే అదనుగా రాజకీయం అంటే ఇష్టం ఉన్న నూతన రాజకీయ నాయకులు గతంలో వార్డు మెంబర్ ఉపసర్పంచ్ ఎంపీటీసీగా పోటీ చేసిన నాయకులు రాజకీయ రంగప్రవేశం చేయాలనుకునే యువకులు నూతనంగా సర్పంచ్ బరిలో నిలబడి సత్తా చాటాలనుకుంటున్నారు. ఏది ఏమైనా ఎన్నికలకు సై నువ్వా నేనా గెలిచేది సై అంటూ హంగామా చేస్తున్నారు నాయకులు.

# జాతీయ రహదారి పై పడుకుని నిరసన తెలిపిన జర్నలిస్టులు

**నాలుగో రోజు కొనసాగిన**

**రిలే నిరాహార దీక్ష**

**మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**

**గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి టౌన్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు...పట్టాలిచ్చి స్థలం చూపించడం లేదంటూ జాతీయ రహదారి పై పడుకొని నిరసన తెలియజేశారు..పట్టాలిచ్చి ఇళ్ల స్థలాలు చూపించడం లేదంటూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాలుగో రోజుకు చేరాయి...ఈ నిరాహార దీక్షలో భాగంగా 5 ఇంక్లైన్ ఆర్చ్ నుండి డప్పు చప్పుళ్ళతో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు...పట్టాలిచ్చారు స్థలాలు ఇవ్వడం మరిచారు అంటూ నినాదాలు చేస్తూ ముందుకు నడిచారు...ముందుగా జయశంకర్ సార్ విగ్రహం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి, జయశంకర్ సార్ విగ్రహానికి పట్టాలను ఇచ్చి నిరసన తెలిపారు... అధికారులు పట్టాలిచ్చి స్థలాలు ఇవ్వకుండా మొద్దు నిద్ర పోతున్నారనీ ఆరోపిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి పై పడుకొని జర్నలిస్టులు నిరసన తెలిపారు..2 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు...ఈ నిరసనకు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు... జర్నలిస్టులు నిరసనతో జాతీయ రహదారి పై భారీగా ట్రాఫిక్ జాం అయింది... అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఇళ్ల పట్టాలను సమర్పించారు... ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చూపించాలన్నారు..లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు...ఈ నిరసనలో ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు నాయకులు, జిల్లా లో ఉన్న జర్నలిస్టు లు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పాల్గొన్నారు...జర్నలిస్టుల ధర్నాకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వెంటనే ఇవ్వాలి ... జిల్లా కేంద్రంలో జర్నలిస్టుకు ఇచ్చిన స్థలాలను వెంటనే ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ పట్టాలను రాజకీయ దురుద్దేశంతో రద్దుచేసి నేటికీ ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రజా పాలనలో జర్నలిస్టుకు అన్యాయం జరిగితే ఎలా అని ప్రశ్నించారు. జర్నలిస్టులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. వారి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కటుకం జనార్దన్ పటేల్, బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ లు ఉన్నారు..

## నేరాలు-దారుణాలు

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

**గార్ల, నవంబర్25, ప్రభాతవార్త:**



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల న్విహణ తప్పనిసరి చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్ కొలిపాక శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూరు పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతి పాఠశాలలోనూ గ్రంథాలయాల నిర్వహణ పటిష్ఠంగా ఉండాల్సిన అవసరం ఉందని, కేవలం పుస్తకాలు ఉంచడం కాదు వాటిని విద్యార్థులకు చేరువ చేయడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని తెలిపారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుండి పుస్తక పఠనాన్ని అలవాటు చేయడం వలన వారి విజ్ఞాన స్థాయి, భాషా నైపుణ్యాలు మెరుగుపడుతాయని ప్రతి ఉపాధ్యాయుడు ఈ కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు. ఆర్.పిలు అరుణ, రాములు, ఉపాధ్యాయులు అబ్దుల్ అజీజ్, శ్రీను, రాము, బిచ్చు, సరస్వతి, రజిని, కమల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో భారీగా యువత చేరికలు

**భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త**



భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ వాస్తవ్యులు, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ధరణి రమణా చారి, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 8వ మరియు 27వ వార్డు జవహర్ నగర్ కాలనీలో మహిళలు మరియు యువత మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి అబద్దాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై కేసిఆర్, కేటీఆర్ గారి నాయకత్వంలో చేస్తున్న పోరాటంలో మేము కూడా భాగస్వాములం అవుతాం, బిఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుంది అనే దృఢ విశ్వాసంతో జవహర్ నగర్ యువత, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారికి పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ బలోపేతానికి,కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ముందుకు సాగుద్దామని పిలుపునిచ్చారు.కార్యకర్తలకు ఇబ్బంది కలిగిస్తే మేము చూస్తూ ఊరుకోం ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు అది ఎప్పుడైనా ఏ అర్ధ రాత్రి అయినా మీకు అండగా ఉంటామని మీ అందరికీ మరొక్కసారి భరోసా ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు శ్రీకాంత్, నగేష్, నాగరాజు, అజయ్, సంపత్, యన్ శ్రీకాంత్, శివ శంకర్, శివ చరణ్, హరీష్, బంటీ, రాఘవ, మహేందర్, మనోహర్, అన్వేష్, మణి, కార్తీక్, రాహుల్, పండు, రేవంత్, భరత్, అఖిల్, రాజు తదితరులు చేరారు. భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, నాయకులు సిగ్గం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరులో ఓటరన్న చూపెటో..!

**తరిగొప్పుల, నవంబరు 25 ప్రభాతవార్త :**




స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.... దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించింది. మొదలైన ఈ ఎన్నికల వాతావరణ వేళ ప్రజానాడి చూస్తే వయోధికుల కన్నా యువతకే సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటరన్న మొగ్గుచూపుతున్నాడని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనే దృక్పథం కలిగి ఉండేటువంటి వారిని సంపూర్ణంగా ఆహ్వానించేందుకు ప్రజలు మొగ్గు చూపుతున్నారని విశ్లేషకులు చెపుతున్నారు. తరిగొప్పుల మండలం ఏర్పడి ఎన్నో యేండ్లు గడుస్తున్నా, గ్రామాలలో అన్నీఉన్నా ఎందుకు అభివృద్ధిలో వెనుకబడి పోతుందో అన్న ఆలోచన ప్రజల్లో మొదలైందని కూడా తెలుస్తుంది. ప్రస్తుతం మండలంలో ప్రధాన పార్టీలలో అంతర్గత విభేదాలతో సర్పంచ్ ఎన్నికల సందడి నెలకొంది. దీంతో అధిష్ఠానం సూచించిన అభ్యర్థులనే నిలబెట్టాలనే నాయకుల మాటతో ఆశావహుల్లో నిరుత్సాహం కనబడుతుందని, దీంతో రెబల్స్ కూడా చాలా పుట్టుకొస్తారా అనే భావన కూడా నెలకొంది. ఇది యువతకు మంచి అవకాశంలా కనిపిస్తుంది. ఏదేమైనా నిస్వార్ధ ప్రజా సేవాభావంతో, యువత ముందుకు వస్తే మాత్రం ఫలితం అందివచ్చే విధంగా ఉందని విశ్లేషకులు అంటున్న మాట. వేచి చూద్దాం మరి స్థానిక సంస్థల పోరులో ఓటరన్న ఎవరికి పట్టం కడతాడో మరి.

## కోతులు వెంబడించడంతో ద్విచక్ర వాహనదారునికి గాయాలు

**గార్ల, నవంబర్25, ప్రభాతవార్త:**

కోతులు ద్విచక్ర వాహనదారున్ని వెంబడించడంతో భయంతో జారిపడి గాయాల పాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గామతండాకు చెందిన భూక్య భద్రు అనే రైతు పెట్రోల్ బంక్ నుండి మండలకేంద్రంలో తాను నిర్వహిస్తున్న కూరగాయాల షాప్ వద్దకు వస్తున్న క్రమంలో డబ్బాల మోరి వద్ద కోతులు వెంబడించడంతో భయంతో జారిపడగా గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కాగా మండలంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినా కనీస స్పందన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి కోతుల బారి నుండి తమను కాపాడాలని వేడుకుంటున్నారు.

## పాలకేంద్రం ఎన్నికల్లో అధ్యక్షుడిగా రవీందర్‌యాదవ్

**నర్మెట, నవంబరు 25 ప్రభాతవార్త :**



స్థానిక విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా నక్కల రవీందర్ యాదవ్ ఏకగ్రీవ oగా ఎన్నికయ్యారు. పాల కేంద్రంలో మంగళవారం నిర్వహిం చిన సమావేశంలో పాల్గొన్న రైతులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా జంగిటి అంజయ్య, కన్నె బోయిన రామకృష్ణ, దన్నారపు వీరన్న, శివరాత్రి రవి, ప్రజ్ఞాపురం నరసింహులు, చెవుల రాజు, కోడెల భూక్య తిరుపతి నాయక్, నాగరాజు, పడిగల రాజయ్య తదితరులు ఎన్నికయ్యారు.

## ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం వ్యాయామ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భాస్కర్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జై. జతయ్య, డాక్టర్ ఎస్.కుమారస్వామి, ఎస్.కిరణ్ కుమార్ గౌడ్, సుమన్ నమిలే, మహమ్మద్ లాల్ సాహెబ్ (పాషా), జరుపుల పల్లవి, చీమల బుచ్చయ్య, మిట్టగడుపుల అన్వేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెచ్‌సి బక్ వ్యాయామ విద్య పితామహుడుగా గుర్తు చేస్తూ ఆయన వ్యాయామ విద్యకు చేసిన అభివృద్ధి వ్యాయామ విద్యకు కరికులం డిజైనింగ్ చేసిన విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అయినటువంటి బీపీఈడీ, ఎంపీఈడీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తీర్మానించుకున్నారు.

కాటారం వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హర్ రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని నాచారం, అన్సాన్ పల్లి గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నాలకు రూ 500 రూపాయల బోనస్ ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ డైరెక్టర్లు సర్వనాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం సులోచన,మాజీ సర్పంచ్ జగన్ నాయక్ ,పిఎసిఎస్ సీఈవో సంతోష్ మరియు సిబ్బంది, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్నట్క అశోక్

## బెగుళూరులో ఇందిరమ్మ చీరల పంపిణీ

మహాదేవపూర్, నవంబర్ 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ, భారీపరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు బగుళూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్నట్క అశోక్, మాజీ ఎంపీపీ బి. రాణి బాయి రామారావు, ఓబీసీ మండల అధ్యక్షులు పొలు మొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాజయ్య, బుర్రి శివరాజ్ , చల్లూరి సాధనందం చారి, దోమల రాజేష్ ,ఆకుల శ్రీనివాస్ , చిప్ప జయంత్ , గయా సంతోష్ , పేర్ని గట్టు స్వామి, ముత్యాల మల్లగౌడ్,చల్ల రమేష్ రెడ్డి , బెగుళూర్ గ్రామ సమాఖ్య సంఘ సభ్యులు సీసీ నిర్మల, సిఏ కారు గౌరక్క, సిఏ ముల్కల రాజమణి, గంట జ్యోతి , దూలం మల్లక్క, గడ్డం సునీత, రాసాకట్ల చుక్క, పరతిరెడ్డి లక్ష్మి ్మ, ముత్యాల జ్యోతి, బుర్రి రాజక్క, కారు లక్ష్మి ్మ తదితరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విజేతలకు బహుమతులు అందజేత

## ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా

## ఏఎమ్ఆర్ లో క్రీడల నిర్వహణ

మల్హర్ రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలను తాడిచెర్ల ఓసీపీ ఆవరణలో ఏఎమ్మార్ కంపెనీ ఎండి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత పదిహేను రోజులు పాటు కార్మికులకు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు అలాగే ఉత్తమ ఉద్యోగులకు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి లు బహుమతులు, ప్రశాంసా పత్రాలు అందజేశారు. కార్మికుల అంకిత భావమే సంస్థ పురోగతికి పునాది అని ప్రతి కార్మికుడు సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఉత్తమ ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్ , సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఫిట్ ఇంజనీర్ కిషన్, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఏఎమ్మార్ అధికారులు విశ్వప్రసాద్, సర్వోత్తమ్, హెచ్ఎర్ డీజీఎం రమేష్ బాబు, సూపర్వైజర్ బొబ్బిలి నరేష్, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా క్రాంతి చీరల పంపిణి

మహాముత్తారం, నవంబర్ 25,ప్రభాత వార్త



మహాముత్తారం మండల కేంద్రంతో పాటు పోలారం, జిలపల్లి, గండికామరం గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాల సభ్యురాలకు ఇందిరా క్రాంతి చీరలను పంపిణి చేసారు. వేరు వేరు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగమళ్ళ రాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు పిట్టల బాపు, మాజీ సర్పంచ్ కల్వపెల్లి లక్సయ్య వేల్పుల సరిత తిరుపతి., అనుప వెంకటయ్య., యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదె రవీందర్, నాయకులు లింగమళ్ళ మల్లేష్, దేవేందర్ రాజు., భాస్కర్ నాయక్, తడండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు

కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారేపల్లిలో గల గొల్లవాడలో శ్రీనుబాబు, శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బోరు వేసి మోటార్ పెట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు మంగళవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీమల రాజు, చీమల సందీప్, పసుల మొగిలి, కొట్టే శ్రీహరి, జాడి రాజేష్, గోనె మహేష్, అజీజ్ ఖాన్, సింగనావేని మహేందర్, సింగనవేణి బాబు పాల్గొనడం జరిగింది.

# చీరల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

చిట్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త;



మండల కేంద్రంలోని సిఏ రమాదేవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ ,ఎంపీడీవో జయశ్రీ ,పంచాయతీ కార్యదర్శి రవికుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని సందర్శించిన అదరపు కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. వివోఓబీ అధ్యక్షురాలు పోచారపు లక్ష్మి ్మ మహిళలు ఆరేపల్లి భద్రమ్మ శీల పాక వెంకటలక్ష్మి ్మ జూపాక సునీత దాసరపు భాగ్యలక్ష్మి ్మ కుమ్మరి కోంరమ్మ సరిగమల భూమమ్మ శిలపాక సరోజన గుర్రపు కవిత ఆర పెల్లి కొమరమ్మ శీలపాక వెన్నెల పాల్గొన్నారు.

# మహిళ సాధికాతే ప్రభుత్వ లక్ష్యం

## బయ్యారం గ్రామంలో మహిళల సందడి

కాటారం, నవంబర్ 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద కుటుంబాల మహిళలకు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నాయని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ్మ, ఐకెపి వివో ఏ స్వప్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జాగిరి శ్రీనివాస్ గౌడ్, జాగిరి రాజబాబు గౌడ్, ఇనుగాల లింగయ్య, ఐలి శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

# గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

భూపాలపల్లి టౌన్, నవంబర్ 25, ప్రభాతవార్త:

తెలంగాణ గౌడ ప్రభుత్వ ఉద్యోగ సంఘ సభ్యులు భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం సమావేశం అయ్యారు.. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు.. అధ్యక్షుడిగా బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి గా వేముల సదానందం గౌడ్ ఎన్నికయ్యారు.. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని గౌడ కులస్తుల ఐక్యత కోసం పనిచేస్తూనే విద్యా వైద్యం అందుకోవడంలో ఇబ్బంది పడుతున్న వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు సంఘ బాధ్యతలో భాగంగా గౌడ కమ్యూనిటీలో అయితే తీసుకొచ్చి ఒకరికోసం ఒకరు పని చేసే విధంగా సంఘాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా కోల్ ఇండియా డిప్యూటీ జనరల్ మైండ్స్ అండ్ సేఫ్టీ అధికారి చిర్ర శ్రీనివాస్ గౌడ్, ముఖ్య సలహాదారులు బుర్ర కుమార్ స్వామి గౌడ్, బాలగోని రమేష్ గౌడ్, అసోసియేటెడ్ అధ్యక్షులు బుర్ర సునీత గౌడ్, అంబటి దేవేందర్, తదితర కమిటీని ఎన్నుకున్నారు..



# కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**కార్మికులకు నష్టం చేసే 4 కోడ్ లను వెంటనే రద్దు చేయాలి**

**కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**

**నేడు కార్మిక సంఘాల జాక్ ఆధ్వర్యంలో కలెక్టర్, జీఎం కార్యాలయాల ముందు ధర్నా**

భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తుందని, కార్మికులకు నష్టం కలిగించే నూతనంగా తెచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నేతలు ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి షేకు హుస్సేన్, టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడి తల సమ్మయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా



కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య స్మారక భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు పాల్గొని మాట్లాడుతూ అనేక సంవత్స రాలుగా కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కేంద్రం కాలరాస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక సంఘాల ప్రమేయం లేకుండానే కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను ఏర్పాటు చేయడం యావత్ కార్మిక లోకానికి తీరని నష్టమని అన్నారు. బిజెపి అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 25, 26న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బి ఎం ఎస్ తప్ప భారీ ప్రదర్శనలకు ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా మంగళవారం భూపాలపల్లి ఏరియాలో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి అనంతరం నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్ ల ప్రతులను దహనం చేశారు. నేడు కార్మిక సంఘాల జాక్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా 26 న జిల్లా కలెక్టర్, ముందు ఉదయం 10 :00 గంటలకు ధర్నా నిర్వహించి, సాయంత్రం 4 గంటల కు జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. 26న జరిగే ఆందోళన పోరాటాలలో కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు దేవరకొండ మధు, బాషనపల్లి కుమార్, బి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట బాధితులకు వెంటనే పరిహారం అందించాలి

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

తూఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి, మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు అన్నింటికీ ఎకరాకు రూ, 25 వేలు నష్ట పరిహారం అందించాలని టిఆర్ఎస్ మండల ఇన్చార్జి నామాల సత్యనారాయణ అన్నారు. మంగళవారం నర్సంపేట రూరల్ బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోత తూఫాన్ వల్ల నష్ట పోయిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జి నామాల సత్యనారాయణ మాట్లాడుతూ మోత తూఫాన్ వల్ల మండలం లోనీ అన్నీ గ్రామాల్లో వరి, మొక్క జొన్న, పత్తి తదితర పంటలు విపరీతంగా నష్ట పోయాయని అట్టి అన్నీ పంటలను ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఎకరాకు రూ, 25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్



చేశారు. ప్రభుత్వం నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ, 10 వెలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క రైతుకు కూడ నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. వెంటనే అధికారులు తూఫాన్ వల్ల నష్ట పోయిన అన్నీ పంటలను పరిశీలించి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తూఫాన్ వస్తె ఉగాది పండుగ రోజు గౌరవ తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు పర్యటించి వెంటనే నష్ట పరిహారం రైతులకు అందించారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసిందని రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి లు ఈర్ల నర్సింహారాములు, మోతే జై పాల్ రెడ్డి, మోటూరీ రవి, కోడారీ రవి, బండారి రమేష్, మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబు, మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, లక్నేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పత్కాల కొమ్మలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి, మండల యూత్ సహాయ కార్యదర్శి బుస శ్రీశైలం, నాగుర్లపల్లీ గ్రామ పార్టి అధ్యక్షుడు సోమర్తి రాజు, రాజులపాటి ఐలయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# బిసి జెఏసి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం కార్యక్రమంలో బీసీ జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్‌ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిఓ



నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, బిసి జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు విద్యాసాగర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు దండు రాంబాబు ముదిరాజ్, కొలిపాక సుధాకర్, గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి, బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ మండల కన్వీనర్ సంఘాల శివ, బీసీ పవర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సంగి నేని లకన్ ముదిరాజ్, జిల్లా కోఆర్డినేటర్ సునీల్, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య యాదవ్ పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో మహా అన్నదానం

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఘనంగా మహన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుతగా గోత్రనామాలతో పూజలు చేశారు. అన్నదాతలుగా ఖమ్మం సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న అజ్మీర స్పందన కార్తీక్, జూలూరి ప్రభాకర్ రాజ్యలక్ష్మి ్మ, కారు పోతుల కవిత విజయకుమార్ దంపతుల కుమార్తె సాయి శ్రీ పుట్టినరోజు సందర్భంగా కారు పోతుల సాయి శరత్ బసవ సందీప్, తాళ్ల పెల్లి చంద్రమోళి గౌడ్ మహన్నదాన కార్యక్రమం జరిగింది. స్వాములు పెద్ద ఎత్తున వచ్చి భజనలు చేసి స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేశారు అయ్యప్ప పూజలు చేశారు అయ్యప్ప నామస్మరణతో ఆలయం మారుమోగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు సహాయ కార్యదర్శి అనంతుల రామనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీరాముల శంకరయ్య చెక్కిలం కృష్ణమూర్తి పాలకుర్తి శ్రీనివాస్ భజన పెల్లి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ బొద్దుల దివాకర్ తక్కెళ్ళపల్లి యుగంధర్ రావు బండారుపల్లి చెంచారావు కోమల్ల భూపాల్ రావు, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాదారపు చంద్రశేఖరం కందికొండ తిరుపతి భూపతి లక్ష్మీ ్మనారాయణ పాల్గొన్నారు.

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు !!

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు జిల్లా ప్రజల ఆకాంక్ష అని శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రూ. 3.40 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మన జిల్లాతో పాటు పొరుగున ఉన్న సిరొంచ ప్రాంతం నుండి కూడా ప్రజలు వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారని, ఏదేని ప్రమాదం జరిగితే ప్రజలు వైద్య సేవలకు సుదూర ప్రాంతాలకు సిటీ స్కాన్ సేవలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ఇప్పటి వరకు సిటీ స్కాన్ పరీక్షల కోసం ప్రజలు వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం పూర్తిగా తీరిందన్నారు. జిల్లా ఆసుపత్రిలోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసుపత్రిలో ఇప్పటికే వెంటిలేటర్లు, సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు చేశామని, త్వరలో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 203 పోస్టులు మంజూరు చేయించామని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి కూడా కృషి చేస్తున్నామన్నారు. గతంలో నెలకు 50 నుండి 100 వరకు మాత్రమే ప్రసవాలు జరిగేవని, నేడు అవి 800 వరకు పెరిగాయని తెలిపారు. అన్ని విభాగాల్లో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఇంకా అవసరమైన వైద్యుల నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈసీఐఎల్ సీఎస్ఆర్ నిధులతో సీమెన్స్ సంస్థ ద్వారా అత్యాధునిక సిటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలు స్కానింగ్ సేవల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఆసుపత్రి సూపరిన్టెండెంట్ డా రాజేంద్ర ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### మహిళ సంఘాల రుణాలు మహిళలకు ఆర్ధిక భరోసా.

### ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ సగటు మహిళ ఆత్మగౌరవం.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల 26 లక్షల 76 వేల వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రారంభించి అంగరంగ వైభవంగా అమలు పరచడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని సగటు మహిళల ఆత్మ గౌరవంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక గ్రూపు సభ్యులకు 20 లక్షల రూపాయల రుణాన్ని అందించి వారిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. సగటు మహిళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యవసరాలకు అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వారందరినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మహిళలపై అత్యంత నమ్మకంతో ఎలాంటి తనకా లేకుండా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. మహిళా సంఘాలకు 202526 ఖరీఫ్ సీజన్ లో 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని వాటి ద్వారా 21,364 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేవారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్ట్యా ప్రభుత్వం పెట్టుబడి సహాయం ద్వారా జిల్లా లో 1300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలను తక్షణమే అందించగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించు కున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయగా , 2900 ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయిందని , 600 గృహాలు స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి అయ్యాయని త్వరలోనే గ్రామీణ ప్రాంతంలో ఉండే నిరుపేద మహిళలు సొంతింటి కలను నెరవేర్చు కోబోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక మంత్రి సీతక్క, ఇతర మంత్రులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఈ అభివృద్ధిలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ములుగు కేంద్రంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళలందరికీ సొంత ఆడబిడ్డలుగా భావిస్తు న్నారని, మహిళల కష్టాలను అర్థం చేసుకొని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఈ అవకాశాన్ని మహిళలు సద్వి నియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఎల్డిఎం జయ ప్రకాష్, ఏపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### మంత్రి సీతక్క



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆదివారం రోజున రాత్రి పది గంటలకు గోవిందరావుపేట మండల కేంద్రంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాబి వృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు వైద్యం మరియు మెడికల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయం నిధి పని చేస్తుంది అని, ఆరోగ్య శ్రీ లాంటి పథకాలతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 10 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందజేస్తుంది అని, ముఖ్యమంత్రి సహాయ నిధి కూడా మెడికల్ ఖర్చులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం నిజంగా హర్షణీయం అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, పేద ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మొత్తం 14 మంది లబ్ధి దారులకు 7 లక్షల 39 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా కార్మిక శాఖా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సూరపనేని నాగేశ్వర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## పాత్రికేయ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పాత్రికేయ క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ టీషర్ట్స్ పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని చల్వాయి గ్రామంలో అశోకు స్వగృహంలో మీడియా మిత్రులకు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పాత్రికేయులు క్రీడలలో కూడా రాణిస్తూ ప్రతిభ కనబరచాలని అన్నారు. ఎప్పుడు వార్తలు సమస్యలు పరిష్కారం అధికారులు రాజకీయాల లో బిజీగా ఉండే పాత్రికేయులు రిలాక్స్ కోసం క్రీడలు ఆడాలని సూచించారు. మానసికోలాసం ప్రతి ఒక్కరికి అవసరమని అప్పుడప్పుడు కాసేపు ఆటలు ఆడడం ఆరోగ్యానికి మంచిదని సలహా ఇచ్చారు. జిల్లా స్థాయిలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలలో మండల జట్టు ప్రథమ స్థానంలో రావాలని స్థానికుడిగా ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన లక్ష్మీదేవిపేట క్రీడాకారుడు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు చెందిన కబడ్డీ క్రీడాకారుడు గోగు శేషు జాతీయ స్థాయి కి ఎంపికైనట్లు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, జనార్ధన్ తెలిపారు. ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని సోనిపాట్ లో జరిగే 35వ జాతీయ స్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ లో గోగు శేషు తెలంగాణ తరుపున పాల్గొంటారని పేర్కొన్నారు. కాగా గత సెప్టెంబర్ లో నిజామాబాదు జిల్లా ముప్కాల్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి జాతీయ స్థాయి కి ఎంపిక అయినందుకు ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు అభినందనలు తెలిపారు.



# ములుగు వార్త

## జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కు నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీక రించిన సుధీర్ రామ్ నాథ్ కేకన్ మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ను మర్యాదక పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పి వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహా జాతర విజయవంతం పై చర్చించారు.

## ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** టాస్క్ ఆధ్వర్యంలో టెలి పర్ఫార్మెన్స్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలను ములుగు జిల్లా యువత సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్ కేంద్రం ఆధ్వర్యంలో టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలను 2024 25 సంవత్సరం లో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన యువత అర్హులని తెలిపారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఆసక్తిగల యువత 9618449360 నెంబర్ ద్వారా లేదా పోస్టర్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు 1 డిసెంబర్ 2025 న ములుగు రీజినల్ సెంటర్ నందు సెలక్షన్ నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు తొమ్మిది రోజులపాటు శిక్షణ అందించబడుతుందని అనంతరం టెలి పర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నందు 20వేల రూపాయల వరకు వేతనం తో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని, ములుగు జిల్లా యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షున్ని సన్మానించిన పాత్రికేయులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పైడాకుల అశోక్ రెండవసారి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో మంగళవారం మండల పాత్రికేయులు అశోకుని ఘనంగా సన్మానించారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తిని వెంకట్, కార్యదర్శి బుచ్చిరెడ్డి ల ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులందరూ అశోక్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, మండలానికి చెందిన అశోక్ రెండవసారి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎంపిక కావడం మండల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో కూడా మండలానికి అశోక్ అందించిన సేవలు మరిచిపోలేనియని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రఘు, ఎల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# చీరల పంపిణీలో అవకతవకలను నివారించాలి

లాకావత్ నరసింహ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అవకతవకలు లేకుండా పంపిణీ చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మీడియాతో నరసింహ నాయక్ మాట్లాడుతూ గతంలో కేసీఆర్ నాయకత్వంలో, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి మహిళకు బతుకమ్మ చీరను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కేవలం మహిళా సంఘాల్లో ఉన్నవారికే, ఇందిరమ్మ చీరలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక చీరల పంపిణీ కార్యక్రమం మహిళా సమాఖ్య వి వో ఎ ల ఇండ్ల వద్ద నిర్వహించడం వల్ల కొందరు మహిళలకు సమస్యలు తలెత్తుతున్నాయని వారికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లు వారి ఇంటి వద్దకు వెళ్లి చీర తీసుకొనే పరిస్థితులు లేనందున పంపిణీ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం లేదా సంబంధిత శాఖ కార్యాలయంలో పంపిణీ చేయాలని కోరారు. ఇంటి వద్దకే ఇందిరమ్మ చీర అంటూ నాయకులు వేదికలపై ఉపన్యాసాలు ఇచ్చారని ప్రస్తుతం వీఓఏల ఇండ్ల వద్ద ఎట్లా పంపిణీ చేస్తున్నారని ప్రశ్నించారు. మరి కొందరు నాయకులు ఆడబిడ్డలంటూ బొట్టు పెట్టి చీర అందించాలని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగిందని, వాటిని అమలు పరచడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాయకులు అధికారులు స్పందించి చీరల పంపిణీ లో ఎలాంటి అవకత కలుగుతావు లేకుండా గ్రామపంచాయతీ కార్యాలయాలు లేదా మహిళ సమాఖ్య ఉప కార్యాలయాల వద్ద పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పంపిణీ అవకతవకల వివాదాస్పదమైతే బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# చేపల పెంపకం ద్వారా గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి కొమురం ప్రభాకర్,



**మంగపేట నవంబర్ 25, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని ఉన్న 73 చెరువుల్లో 16 లక్షల 53 వెల ఉచిత చేప పిల్లల పంపిణి చేయడం జరుగుతుందని మంగపేట ఎంపిడీఓ భద్రు నాయక్ తెలిపారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పెంపకం ద్వారా ఆదివాసీ గిరిజనులు ఆర్థికంగా ఎదగాలని ఎంపిడి ఓ భద్రునాయక్ మంగళవారం అన్నారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీ లలోని 73 చెరువులకు గాను 16 లక్షల 53 వెల ఉచిత చేప పిల్లలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పెసా మొబిలైజర్లకు, గిరిజన మత్స్య సంఘాల అధ్యక్షులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఇందులో మూడు రకాల చేప పిల్లలు బొచ్చ , రవ్వ , బంగారు తీగ లాంటి రకాలను 16 గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఐటీడిఎ పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మత్స్య శాఖ క్షేత్ర అధికారి రమేష్, సిబ్బంది మోనిక, నిహారిక, పంచాయతీ కార్యదర్శులు రాజేష్, పెసా మొబిలైజర్లు జోగ నరేంద్ర, తాటి విజయ్, పోదెం నాగేశ్వరావు, సాలం బాబు, సుమలత, 25 గ్రామ పంచాయతీ ల మొబిలైజర్లు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఇందిరమ్మ చీరల పంపిణీలో కాంగ్రెస్ నాయకులు

**ప్రభాత వార్త ఏటూర్ నాగారంనవంబర్ 25:** మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నారని,వడ్డీ లేని రుణాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఉందంటే కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు కొనియాడారు . రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలు ప్రభుత్వము జమ చేసిందనీ, మొత్తం 3,57,098 సంఘాలకు ఈ నిధులు జమ అయ్యాయని వారు తెలిపారు. ఈ సందర్భంగాడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పంచాయతీ గ్రామీణాభివృద్ధి,



మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క )కుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిగితి డైరెక్టర్ వసంత శ్రీనివాస,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు బందారి లక్కీ,కందుకూరి రతన్, షాపెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కుక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామంలో ఓలం కంపెనీ ఆధ్వర్యంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది ఆ వాటర్ ప్లాంట్ ను పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓలం కంపెనీ చక్కటి నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని సేవా కార్యక్రమాల్లో భాగంగానే 1000 లీటర్ల కెపాసిటీ కలిగిన ఈ ఆర్ వో వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ వాటర్ ప్లాంట్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం దానం చేసిన బొల్లె ఆదినారాయణ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు మాజీ సర్పంచ్ యాలం సరస్వతి, బియర్ యస్ మండల ప్రధాన కార్యదర్శి సోమిడి నరసింహ రావు, తెలంగాణ, ఆంధ్ర ఇన్చార్జ్ హరికృష్ణ తెలంగాణ ఇంచార్జ్ ఆర్గనైజర్ సాంబశివరావు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పసరలో ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర 163 జాతీయ రహదారి చౌరస్తా సర్కిల్లో భాజపా మండల అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో వందే మాతరం 150 ఏళ్ల ఉత్సవ వేడుకలను చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. నిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం గేయ ఉత్సవ కార్యక్రమాల జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్ హాజరై మాట్లాడుతూ,1875లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయాన్ని రాబోయే భవిష్యత్తు తరాలలో జరుపుకుంటున్న జాతీయ కార్య క్రమం. ఈ వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి ఒక సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నవంబర్ 7 2025లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించారు.ఈ గేయం కేవలం ఒక పాట మాత్రమే కాదు, అది దేశభక్తికి, స్వాతంత్ర్య పోరాటంలో సమరయోధుల నినాదానికి ప్రతీక అని ప్రధాని పేర్కొన్నారు.వందేమాతరం మొదటిసారిగా 1882లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన నవల ఆనంద మఠంలో ప్రచారించారని ఆయన అన్నారు.జాతీయ గేయంగా ఆమోదం 1950లో భారత జాతీయ గీతంగా అధికారికంగా స్వీకరించబడింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి దేవేందర్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవిందర్ రెడ్డి , మద్దినేని తేజరాజు , భర్తాపురం నరేష్, తాడ్వాయి మండల అధ్యక్షులు తాళ్ళపల్లి లక్ష్మణ్, సిద్దబోయిన సురేందర్, కర్ర సాంబశివరెడ్డి, కొమురపాలెం ధర్మారావు, పసుల బాబురావు, రుద్రారపు సురేష్, లలిత, మేరుగు సత్యనారాయణ, అంజిరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు, ఆకుల రవిందర్ మురళి, సోమిరెడ్డి, మంజ్యా నాయక్, నిడుమోలు శ్రీనివాస్, విద్యార్థిని , విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

# వెంకటాపూర్, పాలంపేట, లక్ష్మీదేవిపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త :



మండల కేంద్రమైన వెంకటాపూర్ మరియు పాలంపేట, లక్ష్మీ దేవిపేట, గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో మంగళవారం సెర్ప్ సిసి బానోత్ జ్యోతి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా సిసి బానోత్ జ్యోతి మాట్లా డుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తి వంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిల్కూరి ఐలయ్య, బండి శ్రీనివాస్, మామిడిశెట్టి కోటి, చిన్నోజు శ్రీను, కొంపెల్లి రాజిరెడ్డి, వకులాభరణం శ్రీనివాస్, నల్ల కోటి, చీకుర్తి రమేష్, కొండ తిరుపతి, రాజేందర్, సాంబయ్య, ఐలయ్య, రమేష్, రవి, వివో ఓబీ,విఓఏలు,,మహిళా సంఘాల నాయకురాలు,మహిళలు, పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన జిపి అధికారులు

రోడ్లపై వెలిసిన షాపుల తొలగింపునకు నోటీసులు జారీ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 25:** రోడ్డు ప్రమాదాల నివారణకు స్థానిక గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు అందులో భాగంగా స్థానిక వై జంక్షన్ నుండి హైవే ట్రీట్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లపై వెలిసినటువంటి ఆటో గ్యారేజ్ లు, పంచర్ షాపులు పలు దుకాణాలను వెంటనే తొలగించాలంటూ పంచాయతీ కార్యదర్శిరమాదేవి ఆదేశానుసారం గ్రామపంచాయతీ సిబ్బంది నోటీసులు జారీ చేశారు.అనంతరం జాతీయ రహదారి కి ఇరువైపులా 25 ఫీట్ల రోడ్డు బౌండ్రి నీ ఏర్పాటు చేస్తూ పంచాయితీ సిబ్బందితో ముగ్గు పోయించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన షాపులను వెంటనే తొలగించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య, సుధాకర్, దయాకర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగపేట మండలంలోని చీరల పంపిణీ.

**మంగపేట నవంబర్ 25, ప్రభాతవార్త.** మండలంలోని 25 గ్రామ పంచాయతీ పరిధి లోని గ్రామాల్లో చీరాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సీతక్క ఆదేశాల మేరకు ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మండలంలోని కమలాపురం, మంగపేట, మల్లూరు, తిమ్మంపేట, కొత్తపేట, నరసింహసాగర్, ఒడగూడెం, పాలైగూడెం, రాజుపేట తదితర గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గాదె శ్రవణ్ దోమల నరేందర్ అన్నాల నరసింహారావు గూడూరు వెంకటేశ్వర్లు కోడం శ్రీకాంత్ మహిళలు పాల్గొనడం జరిగింది

## నేడు దీక్ష దివాస్ సన్నాహక సమావేశం

**..కేటీఆర్క రామాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

నవంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:నేడు దీక్ష దివాస్ సన్నాహ క సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి కేటీఆర్ వస్తున్నారని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 నుండి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు దీక్ష దివాస్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా నేడు హనుమకొండ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే దీక్ష దివాస్ సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని వినయ్ భాస్కర్ కోరారు. తన అవసరాలకు అనుగుణంగా పార్టీ ఫిరాయింపులే కడియం శ్రీహరి బ్రాండ్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ కడియం శ్రీహరి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగాన్ని, స్పీకర్ ను అవమానించే విధంగా తను రాజీనామా చేయను అంటున్నారు. నువ్వు రాజీనామా చేయకు కడియం శ్రీహరి, బహిష్కరణకు సిద్ధంగా ఉండు అన్నారు. తనకు తానే నీతిమంతుడు అని చెప్పుకునే కడియం శ్రీహరి



దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని గ్రామాల్లో కనీసం తిరిగే పరిస్థితి లేదని అన్నారు. కడియం శ్రీహరి అంత నీతిమంతుడు అయితే రెండు సంవత్సరాలు చేసిన అభివృద్ధి పైన శ్వేత పత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనే నిబంధన సుప్రీంకోర్టులో ఉంది, అని తెలిసి బీసీలను మోసం చేసేందుకు హంగామా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి ప్రధానమంత్రి కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేయకుండా తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తాననడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరి రమాదేవి, కార్పొరేటర్లు చెన్నం మధు, రంజిత్ రావు, సోద కిరణ్ , జోరిక రమేష్, పులి రజనీకాంత్ , మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ఉద్యమాల బలోపేతానికి డిసెంబర్ 9 10 తేదీల్లో జాతీయ సెమినార్



**నవంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

మోడీ ప్రభుత్వ వినాశకర విధానాలతో సంక్షోభంలో కూరుకుపోయిన వ్యవసాయ రంగాన్ని రైతులను కాపాడుకునేందుకు రైతాంగ ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన తక్షణ ఆవశ్యకత ఏర్పడిందని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి అన్నారు. ఈ క్రమంలో అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐఎఎఫ్), జమ్మూరి కిసాన్ సభ (జెకెఎస్) ఐక్యంగా ముందుకు సాగేందుకు డిసెంబర్ 9, 10 తేదీల్లో రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో జరగనున్నాయని తెలిపారు. మంగళవారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన హైదరాబాదులోని ఓంకార్ భవన్ లో జరిగాయని ప్రభాతవార్తకు తెలియజేశారు. సమావేశంలో డిసెంబర్ 9, 10 తేదీల్లో జరిగే జాతీయ సమావేశాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు తమ స్వార్థ పూరిత రాజకీయాల కోసం రైతులను కార్మికులను బలి పశువులను చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించిన రైతాంగానికి కేంద్రం రాతపూర్వక హామీలు ఇచ్చి ఆచరణలో విస్మరించి పరోక్షంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలని అమలు చేస్తున్నారని అందులో భాగంగానే పత్తి, మొక్కజొన్న దిగుమతులపై సుంకాలని ఎత్తివేసారని పత్తి కొనుగోళ్లలో అనేక ఆంక్షలు విధించారని కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్ గా విభజించారని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాని రక్షి ంచి దేశాన్ని కాపాడుకునేందుకు బలమైన రైతాంగ ఉద్యమాలను చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందుకని దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న ఏఐకేఎఫ్ మరియు జే కే ఎస్ ప్రణాళిక బద్ధంగా విలీనం కావడానికి ఐక్య సమావేశాలను డిసెంబర్ 9, 10 తేదీల్లో వరంగల్ జిల్లా గిర్నిబావిలోని జి ఆర్ బి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి, రాష్ట్ర నాయకులు తుకారాం నాయక్, మంద రవి, తుకారం భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వర్గాల అభివృద్ధికి ప్రభు త్వం కృషి



**ఐనవోలు,ప్రభాతవార్త**

పేద వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు.ఐనవోలు మండల పరిధికి చెందిన ఎస్సీ కార్పొరే షన్ ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం హను మకొండ సుబేదార్ లోని ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులు ఆకుల పల్లి బిక్షపతి,కంజర్ల మయ్య్య, బుంగ రాజశేఖర్ లకురూ.50వేల చొప్పున విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడారు.బడుగు బల హీన వర్గాల అభ్యున్నతికి ప్ర భుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మ హేందర్ గౌడ్,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,కాంగ్రెస్ నాయకుడు పోలేపల్లి బుచ్చిరెడ్డి, కట్కూరి రాజు,ఎంపీఓ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**ధర్మసాగర్ నవంబర్ 25 (ప్రభాతవార్త):**



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి జాప్యం జరగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి త్వరగా మిల్లులకు తరలించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి అధికారులునిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు జానకిపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వివరాలను అదనపు కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు సరిపోను గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీల్లో ధర్మసాగర్ తహసీల్దార్ గుత్తికొండ సదానందం సివిల్ సప్లై డిటి భద్రు నాయక్ జిపిఓలు లోకనాథం శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## పిఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో మండల స్థాయి క్రీడలు ప్రారంభం



**ధర్మసాగర్ నవంబర్ 25 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఉత్తర్వుల మేరకు మంగళవారం మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి.ఈ క్రీడలను మండల విద్యాధికారి రామ్ ధన్ ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ మైసయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి మాట్లాడుతూ బాల బాలికలకు వాలీబాల్ కబడ్డీ షాట్ పుట్ పోటీలు 25 వ తేదీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని 26వ తేదీన ఫుట్ బాల్ ఖో ఖో 100 మీటర్ల పరుగు పందెం లాంగ్ జంప్ క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలు నవంబర్ 28 ,29 తేదీలలో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పి డి శ్రీనాథ్ ఉపాధ్యాయులు పాల్గుణ చారి ఉపాధ్యాయినిలు సత్య డి సరస్వతి పి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి సిబ్బందిపై దాడులు ఆపకపోతే విధుల బహిష్కరణ

**నవంబర్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆర్టిసి సిబ్బందిపై రోజు రోజుకూ దాడులు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదని, ఇలాగే దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి బస్సులు అక్కడే ఆపి విధులను బహిష్కరిస్తామని ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్నలు హెచ్చరించారు మొన్నటికి మొన్న సిరిసిల్ల డ్రైవర్ పై దాడిని మరువకముందే 24112025న హకీంపేట డిపో సిబ్బందిపై మరియు అడ్డువచ్చిన ప్రయాణీకులపై అమానుషంగా దుండగులు దాడి చేశారని, వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. గతంలో ఫారూఖ్ నగర్ డిపోలో పని చేస్తున్న యు.రమేష్, కండక్టర్ పై 2 సంవత్సరాల క్రితం డ్యూటీలో ఉండగా దుండగులు దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉండి కండక్టర్ డ్యూటీ చేయలేకపోతున్నాడని, ఇతనికి ఓడీ డ్యూటీ ఇవ్వాలని కాళ్ళరిగేలా బస్ భవన్ చుట్టూ తిరిగినప్పటికీ అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీ ఇవ్వడానికి ఒప్పుకోకపోవడంతో జీవనోపాధి లేక పూట గడవని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి చేసినవారిపై ఎలాంటి శిక్ష విధించలేదు. అలాగే హయత్ నగర్ డిపోకు చెందిన ఒక డ్రైవర్ ను ఒక మహిళా ప్రయాణీకురాలు మెడపై కొట్టడంతో ఎముకలు దెబ్బతిని మెడికల్ అన్ ఫిట్ అయ్యాడు. ప్రస్తుతం ఇతనికి జీవనోపాధి కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం నెట్టివేయబడింది.

వీటికితోడు ఎదురుగా వచ్చే వాహనాల తప్పిదాల వలన యాక్సిడెంట్లకు గురయి డ్రైవర్లు, కండక్టర్లు తీవ్ర గాయాల కారణంగా తమ తమ విధులు నిర్వహించలేని స్థితిలో ఉన్నారు. వీరికి యాజమాన్యం మానవతా దృష్టితో ఇతర డ్యూటీలు కేటాయించి ఆ కుటుంబాలను ఆదుకోవాల్సి ఉండగా యాజమాన్యం కనికరం లేకుండా వారిని రాజీనామా చేసి వెళ్ళిపోయేలా చేస్తోందని విమర్శించారు. కావున విధి నిర్వహణలో దాడులకు గురైన సిబ్బందికి మరియు యాక్సిడెంట్లకు గురైన సిబ్బందికి అవుటాఫ్ డిజిగ్నేషన్ డ్యూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు

తెలంగాణ ప్రభుత్వం సిబ్బందిపై జరుగుతున్న దాడుల పట్ల వెంటనే స్పందించి వారికి తగిన రక్షణ కల్పించాలని మరియు ఆర్టీసి సిబ్బందిపై దాడులకు పాల్పడినవారిని అరెస్ట్ చేయుటకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు పోలీసు డిపార్ట్ మెంట్ కు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రికి మరియు రవాణాశాఖామాత్యులకు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గారికి లేఖలు ఇచ్చినట్లు తెలిపారు

# రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు మోసమే

**ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య**



వరంగల్ బ్యూరో నవంబర్ 25ప్రభాతవార్త

ఎన్నికల మేనిఫెస్టోలో రైతు డిక్లరేషన్ పెట్టి అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ ్మ నర్సయ్య అన్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హన్మకొండ బాలసముద్రం ఏకశిలా పార్క్ వద్ద బీజేపీ కిసాన్



మోర్చా ఆధ్వర్యంలో అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన రైతు నిరసన దీక్షకు అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తోంది. వరంగల్ రైతు డిక్లరేషన్ చేసిన హామీ వెంటనే అమలుపరచాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను మంత్రులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. రైతులు కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా ఉండడంతో బాధాకరం, ఇలా జరగకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అమలుపరిస్తే రైతులకు ఈ ఘోష ఉండదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఫసల్ భీమా పథకం ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలనీ, పెండింగ్ లో ఉన్న రైతు భీమా డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. రుణమాఫీ కానీ రైతులకు వెంటనే 2 లక్షల రుణమాఫీ చెల్లించాలని ఎకరాకు 15000 రూపాయల చొప్పున రైతు భరోసా డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలని రైతులకు క్వింటాల్ కు 500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 30,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు రావు పద్మారెడ్డి, డా.కాళీ ప్రసాదరావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, చాడ శ్రీనివాసరెడ్డి, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.

# సిఎస్‌సి సెంటర్‌లతో ఆరోగ్య పరీక్షలు రద్దు చేయాలి

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్**




వరంగల్ సిటి నవంబర్25 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక సంఘాల సమస్యలను పరిష్కరించాలని జిల్లా లోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. మంగళవారం వామపక్ష ఇతర కార్మిక సంఘాల తో కలిసి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ మహాధర్నా లో పాల్గొన్నారు. అనంతరం వామపక్ష, ఇతర కార్మిక సంఘాల తో కలిసి కార్మిక సమస్యలు పై జిల్లా అధికారులకు వినతి పత్రం సమర్పించారు. బిఎన్అర్ కేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల అనుమతిని రద్దు చేయాలని కోరారు. ప్రతి సంక్షేమ పథకాన్ని వెల్ఫేర్ బోర్డు నుండి కార్మికునికి నేరుగా అందేటట్టు చేయాలని అన్నారు. సిఎస్ సి సెంటర్ ద్వారా ఆరోగ్య టెస్టుల పేరుతో కార్మిక సొమ్ము దోచుకుపోతున్న వ్యవస్థ ను రద్దు చేయాలని హెచ్చరించారు. లెబర్ కార్డు కలిగి ఉండి 60 సంవత్సరాలు పై బడిన అర్హులైన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన నాలుగు లెబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల ను కాపాడుతూ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికుల అందరిని పెద్ద ఎత్తున కూడగట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, భవన నిర్మాణ కార్మికులను పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పెయింటర్ సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ గౌస్ పాషా, జిల్లా కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ చీరల పంపిణీ చేయాలి

**ఏఐఎఫ్డి డబ్ల్యు వరంగల్ జిల్లా కార్యదర్శి కనకం సంధ్య**

**60 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ కూడా చీరలు పంచాలి**

**చీరల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం**




గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండల కేంద్రం లోని "ఓంకార్ నగర్ "లో "అఖిలభారత్ ప్రజాతంత్ర మహిళా సమాఖ్య" వరంగల్ జిల్లా కార్యదర్శి ఖికనకం సంధ్యఖి ముఖ్యఅతిథిగా పాల్గొని "ప్రపంచ స్త్రీ హింస దినాన్ని" పురస్కరించుకొని మాట్లాడుతూ దేశం లో మహిళలపై జరుగుతున్న అగాఇత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని నేడు ప్రపంచ స్త్రీ హింస దినాన్ని జరుపుకునే దౌర్భాగ్య పరిస్థితి ఈ దేశ స్త్రీలకు రావడం చాలా దురదృష్టకరమని ,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఖిమనువాద ఫాసిజంను ఖి మహిళలపై రుద్దుతూ మహిళలను అంగడి సర్కుల లాగా అడ్వర్టైజ్మెంట్ బోర్డుల మీద చూపెడుతూ అర్ధనగ్న చిత్రాలుగా చిత్రీకరిస్తూ మహిళల యొక్క మనోభావాలను దెబ్బతీస్తూ రక్షణ లేకుండా చేస్తున్నది. వారి పాలనలోమహిళలు ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి వస్తారో రారో అనే భయభ్రాంతుల్లో బ్రతకవలసిన దౌర్భాగ్య పరిస్థితి నేడు ఉన్నదని బాధను వ్యక్తం చేశారు. ఈ దేశంలో మహిళలను భారతమాతతో పోలుస్తూ అదే భరతమాత పేరు చెప్పుకొని తిరుగుతున్న బిజెపి ప్రభుత్వం మహిళలపై గుళ్ళల్లో, బల్లల్లో దాడులు జరిగినప్పుడు స్పందించకుండా ఉండడం బాధాకరమన్నారు. బేల్ ను ఇవ్వాలి అని కోర్టులను కోరడం కరెక్టు కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల పేరుతోటి ఎన్నికల సమయంలో సంఘాల వారికే చీరలను పంపిణీ చేయడం వారి ఓట్లకు గాలమేసినట్టే కాదా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 60 సంవత్సరాలు దాటిన మహిళలను మహిళా సంఘం నుండి తొలగించి మీకు పించిని వస్తుంది అని మాయ మాటలు చెప్పి పెన్షన్ మాత్రం ఇవ్వడం లేదు. ఇది ఎంతవరకు కరెక్ట్. కానిపక్షంలో మహిళలందరినీ ఏకం చేసి బహిరంగ కార్యక్రమాలకు పూనుకోవడానికి ఏమాత్రం వెనకాడ బోమని వారు హెచ్చరించారు. ఈక యమునా, పెండ్యాల లలిత, పొన్నాల జగదాంబ, మూడుక సారమ్మ, ఆర్మూరు రాములమ్మ, పల్లం మంజుల పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ నుతొలగించాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ నవంబర్ 25 ప్రభాతవార్త




నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ ను ఎప్పటికపుడు తొలగించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి అంబేడ్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలలోని మురుగుకాలువల్లో జే సి బి యంత్రాల ద్వారా కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని ఎక్కడైనా డ్రైన్ లు చెత్త చెదారంతో నిండి పోకుండా చూడాలని, ప్రధానంగా జంక్షన్ (కూడళ్లలో) ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికపుడు సిల్ట్ తొలగింపు చేపట్టాలని అన్నారు. సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల కెరియర్ పై అవగాహన

భీమదేవరపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త:



వంగరలోని పివి రంగారావు గురుకులంలో మానసిక ఆరోగ్యం కెరియర్ అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం రోజున కెరియర్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా డాక్టర్ గారు హాజరై విద్యార్థులకు మానసిక ఆరోగ్యం స్ట్రెస్ మేనేజ్మెంట్ కెరియర్ గైడెన్స్ పరీక్షల ఒత్తిడి ఎదుర్కొనే లక్ష ్య నిర్ధారణ వంటి అంశాలపై విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్**

వరంగల్ సిటి నవంబర్25 ప్రభాతవార్త



ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జాబితాలో వరంగల్ జిల్లా నుండి మహమ్మద్ అయూబ్ పేరు ప్రకటించిన సందర్భం గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్ మరియు వరంగల్ జిల్లా మంత్రి తూర్పు శాసనసభ్యులు కొండ సురేఖ లను మర్యాదపూర్వకంగా కలిసి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. వారు ఏదైతే విశ్వాసం ఉంచి జిల్లా డిసిసి పదవి కట్టబెట్టినట్టు గానే కాంగ్రెస్ పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి పని చేస్తానని మహ్మద్ అయూబ్ తెలిపారు.

# బీసీలకు న్యాయంచేయడం రెడ్లు-వెలమల వల్లకాదు..!!

**- దొంగవాగ్దానాలు చేసిన కాంగ్రెస్‌ని బొందపెట్టడం ఖాయం**

**- టీఆర్‌పీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : బీసీలకు న్యాయం చేయడం రెడ్లు, వెలమల వల్ల కాదని, బీసీల పేరిట దొంగజీవోలు, కులగణనలు, వాగ్దానాలు చేసిన పార్టీని బొందపెట్టడం ఖాయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్పీ) వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న విమర్శించారు. టీఆర్పీ జనగామ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనికయాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని దొడ్డికొమురయ్య విగ్రహ కూడలివద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతపండు నవీన్ ఎలియాస్ తీన్మార్ మల్లన్న దొడ్డికొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనగామలో మొదటిసారిగా టీఆర్పీ జెండాను ఆవిష్కరించుకున్నామని, అనతికాలంలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మన ఆత్మాభిమాన



జెండాను ఆవిష్కరణ చేసుకోబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులకు సిగ్గు ఉంటే ముక్కునేలకు రాసి బీసీలను ఓట్లు అడగాలన్నారు. బీసీలపేరిట దొంగ జీఓలు, దొంగ కులగణన, దొంగ వాగ్దానాలు చేసిన కాంగ్రెస్‌పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. బీసీ ముఖ్యమంత్రి పేరుతో బీజేపీ పార్టీకూడా పాపం చేసిందన్నారు. కాంగ్రెస్,బీజేపీలు పాపం చేసినా అవేమి పట్టించుకోని బీఆర్ఎస్‌కూడా పాపం మూటకట్టుకుందన్నారు. ఈ మూడుపార్టీలను 2028లో ఈ మూడుపార్టీలను ఒకేదగ్గర సమాధిచేస్తామని, కేసీఆర్ కట్టిన శ్మశానవాటికను వేదికగా చేస్తామన్నారు. బీసీలకు శత్రువులు రెడ్లు అని, బీసీలకు న్యాయం చేయడం రెడ్లు, వెలమల వల్ల కాదన్నారు. గ్రామాలలో ఒక్కరెడ్డి అయినా సర్పంచ్‌గా కానీ, వార్డుసభ్యునిగా పోటీచేసినా వారికి పుట్టగతులు లేకుండా ఓడిస్తామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ నుంచి టీఆర్పీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని జోశ్యం చెప్పారు. ప్రతి ఊర్లో జెండా ఆవిష్కరణ చేసుకుందామని, పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. టీఆర్పీ జెండాసాక్షిగా చెబుతున్నానని రెడ్ల రాజకీయాన్ని సమాధిచేస్తామని శపథం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వనందుకు అమరవీరుల స్థూపంవద్ద కాంగ్రెస్‌పార్టీది తప్పు అని ముక్కు నేలకు రాయాలని, సీఎం వెంటనే రాజీనామా చేయాలని, వెంటనే నోటిఫికేషన్ క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వనందుకు పాలకుర్తిలో ఏర్పాటు చేసిన సభకు ఎన్నికల కోడ్‌పేరిట అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ జనగామ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నాచేశారు. కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రటరీ రజనీకుమార్, టీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జిట్టబోయిన నరేష్‌బాబు, టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

**- టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి**

జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త : విద్యాహక్కు చట్టం అమలు, ఎన్సీటీఈ నోటిఫికేషన్‌కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిఈటి) నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) అన్ని జిల్లాలనుండి ప్రధానమంత్రి కార్యాలయానికి గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా మెమోరాండం సమర్పించామని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ



దేశవ్యాప్తంగా 25లక్షల మంది, రాష్ట్రంలో 45వేలమంది ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తున్న టెట్ పరీక్షను 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపునిస్తూ విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్‌కి ముందు నియామకమైన టీచర్లు టెట్ పరీక్ష వ్రాయాల్సిన అవసరం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించినందునే గత 15సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ వ్రాయలేదని, ఇప్పుడు హఠాత్తుగా రెండేళ్లలో టెట్ పాస్ కాకపోతే ఉద్యోగానికి ఉద్వాసన పలుకుతామని చెప్పడం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పువచ్చి రెండు నెలలు గడుస్తున్నా కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు రివ్యూ పిటిషన్ వేయలేదన్నారు. కనీసం డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టాన్ని సవరించి సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం జనగామ జిల్లా కేంద్రంనుండి ప్రధానమంత్రికి వినతిపత్రాలు మెయిల్/ పోస్ట్ ద్వారా పంపించామని చావ రవి తెలిపారు. బుధవారం నుండి నెలాఖరు వరకు రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులందరికీ వినతిపత్రాలు అందజేస్తామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ ఆకుల శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీనివాస్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్ కృష్ణ, జిల్లా కార్యదర్శులు కృష్ణ మూర్తి, శ్రీనివాస్, కనకయ్య, అగయ్య, రవీందర్, రాజమౌళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

తరిగొప్పుల, నవంబరు 25 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలపరిధిలోని జగ్గయ్యపేటలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, గ్రామ అధ్యక్షుడు పందుగ కనకయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మురి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని, కాంగ్రెస్‌పార్టీ, రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని,



స్వయంసహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందని, మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో ఇంకా సంక్షేమ అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించ చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేష్, యువజన నాయకుడు జల్తారు మహేందర్, రాజు, బాలయ్య, సంపత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

తరిగొప్పుల, నవంబరు 25 ప్రభాతవార్త :



నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామం ఇతర పార్టీల నుండి కొందరు నాయకులు తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 104కోట్ల నిధులు మంజూరు చేయించి మండలంలోని బొంత గట్టు నాగారం, బొత్తల పర్రె గ్రామాల సరిహద్దులలో వాటర్ సిస్టర్న్ తీసుకువచ్చి మండలంలోని వివిధ గ్రామాలకు పైపులైన్ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా అందరి ఆరోగ్యం కొరకు నీలిమ ఆస్పత్రితో మెరుగైన వైద్యచికిత్సలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రతీకార్యకర్తకు అందుబాటులో ఉంటూ కొండంత అండగా నిలుస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సంపత్ రెడ్డి, భాష బోయిన పరశురాములు, మండలరాజు, అపరావ కనకయ్య, సుంకరి రాజు, బాలకృష్ణయ్య, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు బిరెడ్డి జార్జ్ రెడ్డి, నాయకులు చిలువేరు లింగం, జొన్నగోని సుదర్శన్ గౌడ్, భోగ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్

చిల్పూర్, నవంబరు 25 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం రాజవరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రిజిస్టర్లను సరిగ్గా మెయింటైన్ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలనీ, వెంటనే ట్యాగ్ చేసిన ధాన్యం మిల్లులకు తరలించాలన్నారు. ట్యాబ్‌లో ఎంట్రీ చేసి రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలోకి నగదు జమఅయ్యేలా చూడాలన్నారు. ఇప్పటివరకు 1644మంది రైతులకు 3.21కోట్ల రూపాయల బోనస్ డబ్బులు క్రెడిట్ అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ల ప్రకటనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల ప్రకటనను విరమించుకోవాలని ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొదెం మల్లేశం అన్నారు. మంగళవారం నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక 3 వ్యవసాయ చట్టాల తరహాలోనే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సమస్యతో దేశం అట్టుడికి పోయిన సందర్భంలోనే తెచ్చింది. నిజానికి ఇవి అమలు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం కూడా తప్పనిసరి. రాష్ట్రాలు ఇందుకు సంబంధించిన నిబంధనలను కూడా రూపొందించాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికాకుండానే కేంద్రం గత మూడు రోజుల క్రితం హఠాత్తుగా 4 లేబర్ కోడ్ లు అమల్లోకి వచ్చినట్లేనని ప్రకటించిందన్నారు. పాత కార్మిక చట్టాలు వలస వాసన కొడుతున్నాయనీ అందువల్ల ఆ 29 చట్టాల స్థానంలో ఆధునికీకరించిన 4 లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టినట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు పూర్తిగా మోసపూరితం. నిజానికి ఈ లేబర్ కోడ్ లు కార్మికుల మేలు కోసం కాక పారిశ్రామిక యజమానుల, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం రూపొందించినవే. కార్మిక వర్గపు హక్కులన్నింటిని కాలరాసి యజమానుల




దగ్గర బానిసలలా పనిచేసే స్థితికి కార్మిక వర్గాన్ని నెట్టివే 4 లేబర్ కోడ్ లు. ఎప్పుడంటే అప్పుడు యజమానులు కార్మికులను తొలగించే అవకాశాన్ని వీటిలో ఇచ్చారు. గతంలో 100 మంది కార్మికులు ఉన్న ఏ యాజమాన్యమైనా లే ఆఫ్ (మూసివేత) ప్రకటించాలంటే ప్రభుత్వ అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు 300 మందికి మించిన కార్మికులు ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వ అనుమతి అవసరం తప్ప ఆలోపు కార్మికులన్న కంపెనీలకు ఎప్పుడైనా లే ఆఫ్ ప్రకటించే అవకాశం ఇచ్చారు. నిజానికి కంపెనీలు తమ వద్ద పనిచేసే కార్మికులందరిని రిజిస్టర్లలో చూపడం లేదు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పేరుతో లేబర్ కాంట్రాక్టు పేరుతో అత్యధిక కార్మికులను పనిలో పెట్టుకుంటున్నారు. వీరందరికి జాబ్ కార్డులు ఇప్పించే అంశమేదీ 4 లేబర్ కోడ్లలో లేదు. అలాగే మహిళలకు సమానత్వాన్ని ఇచ్చినట్లుగా ప్రభుత్వం ఫోజు పెడుతోంది. కుటుంబ బాధ్యత మోసే మహిళల్ని రెగ్యులర్ షిఫ్టులో పనిచేయించే ప్రస్తుత విధానానికి బదులు రాత్రి కూడా పనిచేయించే అవకాశం ఇందులో చొప్పించారు. అలాగే ప్రమాదకర పరిశ్రమల్లో, గనుల్లో మహిళా శ్రమపై ఉన్న నిషేధాన్ని తొలగించి మహిళల ప్రాణ భద్రతను కాలరాచేందుకు పూనుకున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ వ్యాపారం పేరిట యజమానులకు మేలు చేకూర్చటమే పరమావధిగా రూపొందించిన 4 లేబర్ కోడ్లతో పాటు ఇటీవలే కేంద్రం విడుదల చేసిన శ్రమ్ శక్తి నీతి 2025 ముసాయిదాను కూడా రద్దుచేయాలని, ఉపసంహరించాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇందుకోసం ఈ నెల 26న జరిగే దేశవ్యాప్త ఆందోళనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసను వ్యక్తం చేయాలని పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రొట్టె శ్రీనివాస్ దేవేందర్, రవి, మొగిలి, శ్రీనివాస్, మహేందర్ యాకయ్య, గిరి, నవీన్, కుమారస్వామి, శంకర్ వీరస్వామి, తాండ్ర రాజు, అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యుత్ షాక్‌తో గర్భవతి మృతి

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో ఓ గర్భవతి మృతి చెందిన సంఘటన పట్టణంలోని సర్వాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. మృతురాలు ధారా ప్రత్యూష భర్త అనిల్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రత్యూషతో తనకు 2020లో వివాహం జరిగిందని, తమకు 3సంవత్సరాల వయస్సుగల బాబు ఉన్నాడని ప్రస్తుతం ప్రత్యూష 7నెలల గర్భిణీ అని తెలిపారు. ఆటో మొబైల్ షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం మా భార్య బట్టలు ఆరవేస్తున్న క్రమంలో ఇనుపకడ్డీ తగిలిందని దీంతో ఆ కడ్డీకి విద్యుత్ లైన్ తాకడంతో షాక్ కొట్టి క్రిందపడిపోయిందన్నారు. విషయం తెలియగానే తాను వచ్చి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు పోగా పరీక్షించిన వైద్యులు ఆమె చనిపోయినట్లు తెలిపారని అన్నారు. స్థానిక పోలీసులు పోస్టుమర్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఎం సిపిఐ (యు)బృందం**

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త




పేద ,మధ్యతరగతి ప్రజల రోగుల కోసం నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేమితో రోగులు నానా అవస్థలు పడుతున్నారని రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ , కొత్తకొండ రాజమౌళి అన్నారు . మంగళవారం ఎంసీపీఐ (యు) నాయకుల బృందం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది .రోగుల దగ్గరికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వంద పడకల ఏరియా ఆసుపత్రి నుండి 250 పడకల జిల్లా ఆస్పత్రిగా అప్ గ్రేట్ అయిన సిబ్బంది కొరత చాలా స్పష్టంగా కనిపిస్తుందన్నారు .టెక్నీషియన్స్ , శానిటేషన్ , సెక్యూరిటీ సిబ్బంది ఆసుపత్రికి తగిన విధంగా లేదన్నారు .సిబ్బందిని కొత్తగా రిక్రూట్మెంట్ చేయకపోవడం మూలంగా చాలా సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు .డాక్టర్ల కొరత కూడా ఉందని కార్డియాలజిస్ట్ , న్యూరాలజిస్ట్ లేకపోవడం మూలంగా ఆ వ్యాధికి సంబంధించిన రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వందలాదిమంది పేషెంట్స్ ఈ ఆసుపత్రికి వస్తున్నారని సౌకర్యాల లేమితో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు .ఇప్పటివరకు ఆపరేషన్ థియేటర్ లేకపోవడం శోచనీయమన్నారు .ఇప్పటికైనా సరిపడా సిబ్బందిని నియమించి సరైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకోట్ల యాదగిరి, డివిజన్ నాయకులు గొర్రె సామెల్, కల్లపెల్లి రాకేష్, జన్ను విజయ, బెజ్జంకి పుష్ప, ఈసంపెల్లి గీత తదితరులు పాల్గొన్నారు .

## రోబోటిక్స్ ప్రయోగాలపైన శిక్షణ

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం వరంగల్ జిల్లా లోని 9 ఉన్నత పాఠశాలలో 93 మంది శిక్షకుల సహాయంతో 1300 మంది నర్సంపేట ప్రాంతీయ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ కార్యక్రమాన్ని సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ 9 పాఠశాలు జిల్లా విద్యాధికారి ద్వారా ఎంపిక చేయబడినవి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి, వర్క్ షాప్ ఇంచార్జ్ డాక్టర్ బైరి సత్యనారాయణ, తోపాటు వర్క్ షాప్ కమిటీ సభ్యులు రసాయన శాస్త్రం విభాగ అధిపతి డాక్టర్ కందాల సత్యనారాయణ, గణిత శాస్త్ర విభాగ అధిపతి ఆర్.రుద్రాణి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.పూర్ణచందర్ పర్యవేక్షణలో భాగంగా నర్సంపేట పట్టణంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇటుకాలపల్లిని సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను పరిశోధనలపై ఆసక్తి రేకించేలా చేస్తాయని, ఇలాంటి కార్యశాలలకు పాఠశాల తరపున పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, పింగిళి మహిళా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మరియు సోహం అకాడమీ నుంచి ట్రైనర్లు 93 మంది నర్సంపేట ప్రాంతీయ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శిక్షణ నిర్వహించి రోబోటిక్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ రోబోటిక్స్ అనేది రోబోల రూపకల్పన, నిర్మాణం, ఆపరేషన్, మరియు అనువర్తనాల, గురించి తెలిపే ఇంజనీరింగ్ మరియు సాంకేతికత అని వీటిపై విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి అవగాహన, ఆసక్తిని కల్పించాలని తెలియజేశారు. వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో కీలకమైన రోబోటిక్స్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో, భవిష్యత్తులో రోబోటిక్ సైన్స్ లో మెంటారుగా ఎదగడానికి అవకాశం కల్పించడం, సిద్ధాంతపరమైన జ్ఞానంతో పాటు, హ్యాండ్స్ ఆన్ ప్రాజెక్టులు, రోబోటిక్ కిట్లతో పాటు సీనియర్ విద్యార్థుల ప్రత్యక్ష పర్యవేక్షణ మార్గదర్శకత్వంలో సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రశ్నల ద్వారా తమ ఆసక్తిని తెలియచేసారు, పాల్గొన్న విద్యార్థులందరికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## ఉప్పరపల్లి విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ

చెన్నారావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులను భవిష్యత్ సాంకేతికతకు సిద్ధం చేయడానికి సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ కార్యక్రమం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు గల 105 మంది విద్యార్థులు ప్రయోగాత్మకంగా పలు కృత్యాలు చేసి, ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక అవగాహన, హార్డ్ వేర్ పరిజ్ఞానం, ప్రాజెక్ట్ డిజైన్ మరియు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బాలాజీ రావులకు రోబోటిక్స్ కిట్ను సోహం రోబోటిక్స్ అకాడమీ ప్రతినిధి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అందజేశారు. ఉపాధ్యాయులు కె.సంతోష్ కుమార్, ఎల్. మొగిలి, కె. మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్

నర్సంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం స్థాయి మహిళా సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలను మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం 4006 సంఘాలకు మూడు కోట్ల 39 లక్షలు నెక్కొండ మహిళా సంఘం సభ్యురాళ్లకు పంపిణీ చేసినారు. మండలానికి 825 సంఘాలకు 76 లక్షల రూపాయలు మహిళా సంఘం సభ్యురాళ్లకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. డిఆర్డిఓ రామ్ రెడ్డి, ఆర్డీవో ఉమా రాణి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డిపిఎంలు అనిల్, శంకర్, ఆరు మండలాల ఏపీఎంలో మండల సమాఖ్య అధ్యక్షులు, తాసిల్దారులు, లబ్ధిదారులు సభ్యులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులపై నల్లబ్యాడ్జీలతో చీకటి సూర్యుల నిరసన

## నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక జేఏసి నిరసన

**భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త**



నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1, 5, 6, ఓసీపీ 02, 03, ఏరియా ఆసుపత్రి, వర్క్‌షాప్, సెక్యూరిటి విభాగం వద్ద ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయటం వలన కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ మధుకర్‌రెడ్డి పర్యవేక్షణలో సెక్యూరిటి విభాగంలో డిప్యూటి జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. కేటికే 6వ గని వద్ద స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్, ఫిట్ సెక్రటరీ చిరుత లక్ష్మినారాయణ, టిబీజీకేఎస్ నాయకులు సురేష్‌చారి, బాషనపల్లి కుమారస్వామి తదితరులు తమ నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఏరియా ఆసుపత్రిలో సింగరేణి ఐఎన్‌టియుసి మహిళా విభాగం అద్యక్షురాలు మద్దినేని శేషారత్నం, యూత్ అద్యక్షులు ఆరుముల్ల రాజు, మహబూబి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు కామెర గట్టయ్య, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, పోతుల నరసయ్య, చంద్రగిరి శంకర్, నామాల శ్రీనివాస్, పవన్, మల్లేష్, సాజిత్ పాల్గొన్నారు.




## జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు మద్దతు పలికిన మాజీ ఎంఎల్ఎ గండ్ర

**భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త**



నాలుగు రోజులుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఎంఎల్ఎగా ఉన్నప్పుడు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న ఫోర్త్ ఎస్టేట్ అయిన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు కావాలని కోరగా కలెక్టర్ కార్యాలయం దగ్గరలో స్థలాలు కేటాయించటం జరిగిందన్నారు. తరువాత కొంత మంది జర్నలిస్టులకు గణపురం మండలం మైలారం శివారులో 37 మందికి ఇళ్ల పట్టాలు కేటాయించి పట్టాలు ఆ రోజు కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది అన్నారు. కానీ నేటి కాంగ్రేస్ ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల పట్టాలు రద్దు చేయటం హేయమైన చర్య అన్నారు. జర్నలిస్టులను కాంగ్రేస్ ప్రభుత్వం బాధపెట్టడం సరికాదన్నారు. కలెక్టర్, మంత్రి శ్రీధర్‌బాబు సైతం ఇక్కడి వెళుతున్నా వారి సమస్యను పట్టించుకోవటం లేదని ఆరోపించారు. జర్నలిస్టుల న్యాయ సమ్మతమైన ఇళ్ల పట్టాలను తక్షణమే అందజేయాలని గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు.

## బొల్లి రాజయ్య కుటుంబానికి న్యాయం చేయాలి

**భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో మరణించిన పారిశుధ్య కార్మికుడు బొల్లి రాజయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న క్రమంలో మంగళవారం మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ధర్నాకు మద్దతు పలికారు. మున్సిపాలిటి కార్మికులు ప్రతినిత్యం పనులు చేస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని అన్నారు. ఈక్రమంలో విధి నిర్వహణలో బొల్లి రాజయ్య మరణిస్తే మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు వారి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. బొల్లి రాజయ్య కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని లేని పక్షంలో వారి పక్షాన పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు సెగ్గెం సిద్దూ, ముంజంపల్లి మురళీధర్, కరాటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులకు పలువురి సన్మానం

**భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షులుగా నియామకం అయిన బట్టు కర్ణాకర్‌ను మంగళవారం ఐఎన్‌టియుసి విద్యుత్ విభాగం జిల్లా అద్యక్షులు కట్ల సదయ్య ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. అదే విధంగా కాకతీయ కోల్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ తరపున సిరుప అనిల్, నాగపూరి సమ్మయ్య, ఆకుల శ్రీనివాస్, రేకుల కుమార్, వెంకటాద్రి, మేనం తిరుపతి, చిర్ర రమేష్ తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు. భూపాలపల్లి పట్టణంలోని 24వ వార్డు కాంగ్రేస్ పార్టీ నాయకులు ఉప్పుగళ్ల కిషోర్‌రెడ్డి, మొహమ్మద్ ఇర్ఫాన్, మేనం తిరుపతి, కేవి అశోక్‌గౌడ్, ఎండి షాబీర్‌ఖాన్ తదితరులు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు.



## పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్ ల అప్పగింత

### సీఐ మల్లేష్

**చిట్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త :**




మండలంలోని అందుకుతండ గ్రామానికి చెందిన గోపాల్ , గద్దర్ అనే వ్యక్తులు పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్ ల ను సీఐ మల్లేష్ చేతులమీదుగా మంగళవారం బాధితులకు అందజేశారు. గత రెండు నెలల క్రితం ఇద్దరు వ్యక్తులు చిట్యాలకు వచ్చే క్రమంలో మార్గమధ్యంలో ఒప్పో, మోటో కంపెనీలకు చెందిన మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ మొబైల్ ఫోన్ల వివరాలను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా కనుగొన్నారు. దొరికిన రెండు మొబైల్ ఫోన్ లను సీఐ మల్లేష్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సీఐ మల్లేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చిట్యాల ఏడిఈ గా సుందర కుమార్ బాధ్యతల స్వీకరణ

**చిట్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త:**

చిట్యాల ట్రాన్స్ కో ఏడిఈ గా సుందర కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం జిల్లా వైరా ఏ ఈ గా పనిచేసిన సుందర కుమారుకు ఏ డి ఈ గా పదోన్నతి లభించింది. గతంలో ఇక్కడ పనిచేసిన ఇన్ ఛార్జ్ ఏ డి ఈ శ్రీనివాసును సర్కిల్ ఇన్స్ స్ట్రక్టర్ గా వెళ్లినట్లు చెప్పారు. ఏడిఈ గా బాధ్యతలు చేపట్టిన సుందర కుమార్ ను ఏ ఈలు చంద్రశేఖర్, సందీప్ కుమార్ , సబ్ ఇంజనీర్లు వెంకట్, సుమంత్, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది బొకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## కాంగ్రేస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో క్యాంపు కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజన్నల సంఘం నాయకులు జక్కుల కోంరయ్య, గాదె గట్టయ్యలు పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఎంఎల్ఎ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లలను వదిలిన ఎంఎల్ఎ

**భూపాలపల్లి, నవంబర్25, ప్రభాతవార్త**



భూపాలపల్లి నియోజక వర్గంలోని భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామంలోని భీంఘన్‌పూర్ చెరువులో మంగళవారం ఉచిత చేప పిల్లలను ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు వదిలారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పథకం మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చేపల పెంపకం వృత్తిగా ఉన్న ముదిరాజ్, బెస్త, గంగపుత్రులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని, వీరి అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ పథకంను తీసుకొచ్చినట్లు తెలిపారు.

# గార్లలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**-అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**గార్ల,నవంబర్25,ప్రభాతవార్త:**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం గార్లలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గార్ల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండలంలోని ముల్కనూర్, గార్ల, చిన్నబంజర, వస్రాంతండా, లింగ్య తండా గ్రామాల్లో రూ.5.82కోట్లతో నిర్మించనున్న లింక్ బీటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచితంగా చీరెలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 3193మంది స్వయం సహాయక సంఘాలకు రూ.2,86,93,948 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. గత బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో తేడాను ప్రజలే గమనించుకోవాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, గార్ల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలపార్టీ అధ్యక్షులు రామారావు, కాశయ్య, రాజు, కృష్ణ, నాగేశ్వర్‌రావు, ఝాన్సీ, సైదయ్య, రాంసింగ్, కిషన్, రవి, మోతిలాల్, యాకుబ్‌పాషా, రాజీవ్, లెనిన్, రాంసింగ్, కుమార్, రమేష్, వెంకయ్య, సురేష్, శ్రీకాంత్, సురేందర్, సురేష్, నర్సయ్య, మాన్సింగ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారం పెద్దచెరువులో చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే

**బయ్యారం,నవంబర్25,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో మత్స్యకార రైతులందరికి ప్రభుత్వం వందశాతం రాయితీతో అందించే చేపపిల్లలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం బయ్యారం పెద్ద చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగాన్ని అభివృద్ధి చేస్తూనే మత్స్యకారులను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాయితీతో చేపపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. బయ్యారం పెద్దచెరువులో వరదల వలన నష్టపోయిన మత్స్యకారులను ఆదుకుంటామన్నారు. సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపిడివో దీపికరెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్, రాసమల్ల నాగేశ్వర్‌రావు, వెంకటపతి, సీతారాములు, రాకేష్, లద్దు బాబు, సురేష్, వెంకటరమణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 108సేవలు పకడ్బందీగా నిర్వహించాలి

**బయ్యారం,నవంబర్25,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 108అత్యవసర సేవలను పకడ్బందీగా నిర్వహించాలని ఆడిట్ అధికారిగుమడాల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బయ్యారం మండల పరిధిలోని రెండు వాహనాలను ఆడిట్ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సేవలలో 108వాహనాల ప్రాధాన్యత, ఔషధాల తనిఖీ, కాలం చెల్లిన మందులు, వాటి పనితీరును ఈఎంటి వేమిశెట్టి నరేష్, పైలెట్ రాంబాబులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో జిల్లా మేనేజర్ బత్తిని మహేష్‌కుమార్, ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ మంజూరిలో అవినీతిని అరికట్టాలి

**మహబూబాబాద్ టౌన్,నవంబర్25,ప్రభాతవార్త:**



విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ మంజూరిలో అవినీతి అక్రమాలను అరికట్టాలని విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, గుగులోతు కిషన్‌నాయక్, సోమ గోవర్ధన్‌లు అన్నారు. మంగళవారం జిల్లా ట్రెజరి అధికారికి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024మార్చి తర్వాత పదవీ విరమణ చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గత 20మాసాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి బకాయిలు రావడం లేదని, పెన్షన్ మంజూరి, బకాయిల విషయాల్లో కార్యాలయ సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడి మానసిక వేదనకు గురిచేస్తున్నారని అన్నారు. తక్షణమే కాలయాపన చేయకుండా పెన్షన్ మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మురళీధరస్వామి, పళ్ల వెంకన్న, రవీందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోదండరామాయలంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

**బయ్యారం,నవంబర్25,ప్రభాతవార్త:**

బయ్యారం శ్రీ కోదండరామాలయంలో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు సుదర్శన ఆచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల యాత్ర

**మహబూబాబాద్ టౌన్,నవంబర్25,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఆర్టీసీ యాత్ర స్పెషల్‌లో భాగంగా మంగళవారం మహబూబాబాద్ నుండి మేడారం చేరుకొని సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకొని ఆర్టీసీని పరిరక్షించి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రతినిధి పట్టాభి లక్ష్మయ్య, జిల్లా ప్రతినిధి గూడెల్లి బిక్షపతి, ఉద్యోగుల డిపో అధ్యక్షులు మాచర్ల సుధాకర్, డిపో కార్యదర్శి రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ రంజాన్, సురేంద్రాచారి, వెంకన్న, కృష్ణయ్య, హరికుమార్, నర్సింగరావు, వెంకన్న, అజీముద్దిన్, సాదిక్, గురుమూర్తి, పుల్లారెడ్డి, ఉపేందర్ రెడ్డి, రంగారెడ్డి, రవి, సత్యనారాయణ రెడ్డి, గోపి, శ్రీనివాస్, ఉపేంద్రచారి, కృష్ణమూర్తి, సొంబయ్య, నాగభూషన్‌రావు, సమ్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

**చిన్నగూడూరు,నవంబర్25,ప్రభాతవార్త:**



మండలంలోని జయ్యారం గ్రామం గౌడబజార్‌లోని నల్లాల బావిలో చెత్తచెదారం పేరుకపోవడంతో వార్త దినపత్రికలో మంగళవారం వచ్చిన 'ఇలా అయితే మంచినీరు త్రాగేదెలా' అనే కథనానికి స్పందన లభించింది. తక్షణమే స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు సిబ్బందితో నల్లాల బావిలోని పేరుకపోయిన చెత్తచెదారాన్ని తొలగించివేశారు. దీంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలబడి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న 'వార్త విలేఖరిని' పలువురు అభినందించారు.

## పొలం బాటలో విద్యుత్ అధికారులు

**చిన్నగూడూరు,నవంబర్25,ప్రభాతవార్త:**



మండలం లోని ఉగ్గంపల్లి గ్రామం, దూమ్లతండాలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ భద్రత, విద్యుత్ వాడకంలో పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ జహుర్‌పాషా, ఏఎల్ఎం అశోక్, నారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖభరస్థాన్ సమస్యలు పరిష్కరిస్తా

**-ఎమ్మెల్యే కనకయ్య**

**గార్ల,నవంబర్25,ప్రభాతవార్త:**



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం గార్ల పర్యటన నేపథ్యంలో ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖభరస్థాన్ సమస్యలను విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో ఖభరస్థాన్ కమిటీ అధ్యక్షులు ఎం.డి రహింఖాన్, ఉపాధ్యక్షులు షేక్ మౌలానా, ప్రధాన కార్యదర్శి షబ్బీర్‌ఖాన్, సభ్యులు అబ్జల్ బేగ్, సలీం, ఇమ్రాన్, జాఫర్, జాన్‌ఖాన్ ఉన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**గార్ల,నవంబర్25,ప్రభాతవార్త:**

గార్ల పట్టణానికి చెందిన అంబటి వీరస్వామి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్సీ తాతా మధు ద్వారా మంజూరైన రూ.39000వేల చెక్కును సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యవతి, చింత కొండలరావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జీఓ 46పై భగ్గుమన్న కేయూ బీసీవిద్యార్థి జేఏసీ

- కేంద్ర రాష్ట్ర

## ప్రభుత్వాల దిష్టిబొమ్మల దగ్ధం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :**

బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరేగంటి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా దొంగ వైఖరి వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకట్ట వేస్తున్నాయని, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అసెంబ్లీలో చట్టం చేసి పార్లమెంటు పంపించి గవర్నర్లకు రాష్ట్రపతికి పంపించిన మనీ చెబుతూనే మరి స్థానిక సంస్థలు ఎన్నికలకు పోవడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. బీసీల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చెప్పి బీసీల ఓట్లు కొల్లగొట్టుకొని అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా బీసీలకు ధర్మబద్ధంగా రావలసినటువంటి 42 శాతం రిజర్వేషన్లపై డిసెంబర్ ఒకటి నుంచి జరిగేటటువంటి శీతాకాల సమావేశంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అఖిలపక్షాన్ని తీసుకొని పెద్దఎత్తున ఢిల్లీ పాలకుల పైన పోరు



చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తోక ముడిచి బీసీల నడ్డివిరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. బీసీలకు 2019 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 18 శాతం నుండి 22 శాతం వరకు బీసీ రిజర్వేషన్లు అమలు జరిగితే ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో 16శాతంనుండి 20శాతంవరకే రిజర్వేషన్లను కేటాయించాలని ,అనేక డివిజన్ల లో , మండలాలలో బీసీలకు ఒక్కటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని ,మండలాల వారీగా చూస్తే ఒక మండలంలో గత ఎన్నికలలో కంటే కనీసం రెండు మూడు గ్రామాల బీసీ కోటాను తగ్గించారని ఆయన ఆవేదన వ్యక్తంచేస్తూ బీసీలను రాజకీయంగా అణగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని, త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికారులు ఎలాంటి శాస్త్రీయత లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రిజర్వేషన్లు కేటాయింపులు చేశారని అధికారులు చేసిన తప్పిదాల మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల కంటే ప్రస్తుతం జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. బీసీ సమాజం గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులను బిజెపి పార్టీ నాయకులకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సమాజం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు పోరాటం చేయాలని బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు జరగాలంటే పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల పైన చర్చ జరిగి రాజ్యాంగ సవరణ జరిగితేనే బీసీల కల సహకారం అవుతుందని బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అందుబాటులోకి వస్తాయన్నారు. అందుకు బీసీల సత్తా ఏందో దమ్మేందో ధైర్యం ఏందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చూపించాలని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో అరశాతం లేని వాళ్ళకి 10శాతం రిజర్వేషన్ ఇవ్వచ్చు కానీ 60శాతం ఉన్న బీసీలకు 42శాతం ఇవ్వడానికి కాకమ్మ కథలు చెప్పుకుంటూ వస్తా ఉన్నారని ఇక మీ మాయమాటలు నమ్మి ఈ రెండు పార్టీలను కూడా బీసీ సమాజం నమ్మకూడదని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు అన్వేష్, రవితేజ, సుధీర్, రాజశేఖర్, రాజేష్, అనిల్, రవి, గణేష్, నితిన్, సాయివరుణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జిల్లా అధ్యక్షురాలుకు శాలువతో సన్మానం

**నెల్లికుదురు (ఇనుగుర్తి),నవంబర్ 25,ప్రభాతావార్త**




కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాలిగా భూక్యా ఉమా గారిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడం పట్ల చిన్న నాగారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొయ్యడి యాకాంతం మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు దాసరి ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు ఉమా గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందించి శాలువ తో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళ లకు సముచిత స్థానం అందించి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించుటకు పార్టీ కృషి చేస్తుంది అన్నారు ఉమా గారి ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది అన్నారు

## వరద బాధితులకి నష్టపరిహారం చెల్లించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :**



మొంత తుఫాన్ వలన వరంగల్ మహానగరంలో ఆస్తి నష్టపోయిన వరద బాధితులకి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, జిల్లా అధికార యంత్రంగానికి విజ్ఞప్తి చేశారు. మొంత తుఫాన్ వలన నగరంలో ఇల్లు, ఆస్తి కోల్పోయిన వరద బాధితులకి నష్టపరిహారం చెల్లించటంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో దరిదాపు 40కాలనీలు లోతట్టు ప్రాంతాలు వరద ముంపుకి గురికావడం వలన ఇల్లు, గృహోపకరణాలు, వాహనాలు వరద నీటిలో మునిగి తీవ్రనష్టం వాటిల్లింది కాబట్టి ప్రభుత్వం ప్రకటించిన పదిహేను వేలరూపాయలు కాకుండా ప్రతీఇంటికి తక్షణమే 25వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నగరం వరద ముంపుకి గురికాకుండా చర్యలు చేపట్టాలని అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకి జిల్లా అధికారులకి విజ్ఞప్తి చేశారు.

## కోటిమహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**జనగామ టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త :**

కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో ఇందిర మహిళాశక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ హాజరై చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు తెలంగాణ సాంప్రదాయంలో అక్కాచెల్లెళ్లకు సోదరులు చీరలు పెట్టే సాంప్రదాయం ఉందని, ఆ సాంప్రదాయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లింగాల నర్సి రెడ్డి, వెంకిర్యాల గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల ప్రసాద్, మాజీ సర్పంచ్ కాలే ఉప్పలయ్య, ఓబీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల లక్ష్మణ్, ఏదునూరి రవీందర్, కర్రె రాజు, జనగామ మండల కోఆర్డినేటర్ సోషల్ మీడియా, మెరుగు పెద్దలు, రామగుండం, నర్సింహులు, బనుక ప్రభాకర్, సిద్దప్ప, జోగు సత్యనారాయణ తదితరులున్నారు.

## విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



విద్యార్థులు పుస్తకాలను చదువడంతో పాటు వాటిలోని అంశాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు తార్కికంగా ఆలోచించుటకు, కొత్త ఆలోచనలు పెంచుకొనుటకు ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడుతాయన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్థానం సంపాదించాలని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల ఎగ్జిబిట్లను పరిశీలించి అభినందించారు. ఈ ప్రదర్శనలో 85ఇన్‌స్పైర్, 230బాల వైజ్ఞానిక పాల్గొన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి తెలిపారు. సైన్స్ అధికారి అప్పారావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్యువల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా ఆటల పోటీలు ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 25 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య మాట్లాడుతూ ఈ ఆటల పోటీలు విద్యార్థినులకు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ధైర్యాన్ని ఇస్తాయని, ఇలాంటి కార్య క్రమాలు చేయడం ద్వారా ఆరోగ్యం క్రమశిక్షణ అలవరుస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ ఆటల పోటీలలో యూనివర్సిటీ తరఫున రాష్ట్రీయ జాతీయ పోటీలలో విద్యార్థినులు పాల్గొంటున్నారని తెలిపారు. కళాశాల అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, సురేందర్, సాయితరుణ్, కిరణ్, వైష్ణవి, యశస్విని, వీణ, దీప్తి, రచన, శ్రీజ, పూర్ణ చందర్ కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది యాదగిరి , సుమన్, సాయి చాగంటి శ్రీనివాస్, జ్యోతి పాల్గొన్నారు.

## శాస్త్ర విద్యా సాధన కోసం పోరాటాలు నిర్వహించాలి

**నెల్లికుదురు,నవంబర్ 25,ప్రభాతవార్త**

నెల్లికుదురు మండల 11వ పిడిఎస్యు మహాసభను మండల నాయకుడు ఇరుగు స్టాలిన్ అధ్యక్షతన నిర్వహించగా,ఈ సభకు పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ... పిడిఎస్ యు విద్యార్థి సంఘం సమాజంలో గుర్తింపును కలిగి దేశంలో సమ సమాజం రావాలని పోరాడుతుందని ఇటువంటి విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని కొనియాడారు నేడు దేశంలో రాష్ట్రంలో పాలకవర్గ పార్టీలు విద్యా రంగాన్ని విస్మరిస్తున్నాయని అందులో భాగంగానే తక్కువ నిధులు కేటాయిస్తూ ప్రాథమిక విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఉన్నత విద్యను గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రైవేటు సంస్థలు పుట్టగొడుగుల వలె పుట్టుకొస్తున్నాయనీ మరో ప్రక్కన ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి అని తెలిపారు. విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన శిరీశీగీ విద్యార్థి సంఘం బలమైన సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన పి డి ఎస్ యు నెల్లికుదురు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా ఇరుగు స్టాలిన్, ఉపాధ్యక్షుడిగా రాజేష్ కార్యదర్శిగా లహరి సహాయ కార్యదర్శిగా ఆదర్శ్ కోశాధికారిగా లెనిన్ తో పాటు ఎనిమిది కార్యవర్గ సభ్యులతో 13 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల హాస్టల్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మద్యం నిబంధనలు అతిక్రమించొద్దు

కొత్తగూడ నవంబర్ 25 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మద్యం టెండర్ల తో నూతన్న గ మద్యం షాపులను డిసెంబర్ 01 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగ ప్రారంభించనుంది. ఈ సందర్బంగా ఆదివాసీ సంఘాల నాయకుల సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం టెండర్లకు ఇచ్చినటువంటి గెజిట్ ను మద్యం లైసెన్స్ దారులు పాట్నిచాలని ఉమ్మడి కొత్తగూడ మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు కావున ఎక్సైంజ్ అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షి ంచాలని రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం టెండర్ల కీ ఇచ్చిన గెజిట్ పాటించని యెడల చట్ట ప్రకారం



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కల్తి నరేష్, "తుడుం దెబ్బ"కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్,ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య లు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పంచాయతీ ఎన్నికల సందడి

### తొలి దశలోనే గూడూరులో మండలం
### 41 సర్పంచ్‌లు, 354 వార్డులకు ఎన్నిక
### ఓట్లు వేయనున్న 48570 మంది ఓటర్లు

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త
పంచాయతి ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నగారా మోగించడంతో ఏజెన్సీలో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. మొత్తం మూడు దశల్లో పంచాయతి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఇసి ప్రకటించిన నేపథ్యంలో మందుగా అందజేసిన ప్రతిపాదనల ప్రకారం గూడూరు మండలంలో తొలి దశలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఈమేరకు మండలంలోని 41 గ్రామపంచాయతీలలో 41 సర్పంచ్ పదవులుకు, 354 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్ల కొరకు సిద్దమవుతున్నారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది, ఎన్నికల అధికారుల నియామకాలు పూర్తి చేసి వారికి శిక్షణ కూడా ఇచ్చి సిద్దంగా ఉంచిన విషయం తెలిసిందే. తొలి దశ ఎన్నికలకు సంబంధించి ఈనెల 27న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించనున్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, ఉపసంహరణ తదితర తంతు అనంతరం డిసెంబర్ 11న తొలి దశ పోలింగ్ జరగనుంది. మండలంలో సిద్దం చేసి ఉంచిన పోలింగ్ కేంద్రాల వారీ ఓటర్ల జాబితాల ప్రకారం ఈ పంచాయతి ఎన్నికల్లో మొత్తం 48570 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకు గాను గ్రామపంచాయతీలలో ఉన్న వార్డుల ప్రకారం మండలంలో మొత్తం 354 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను కూడా మూడు మాసాల క్రితమే అధికారులు పూర్తి చేసి పెట్టుకున్నట్లు తెలిసింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా మండలంలో ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జిఓ నం46 ప్రకారం చేపట్టిన రిజర్వేషన్ల ప్రక్రియలో మెజారిటీ పంచాయతీల్లో సర్పంచ్ పదవులను షెడ్యూల్‌తెగల (ఎస్టీ) వారికే కేటాయించారు. మొత్తం 41 పంచాయతీల్లో 31 పంచాయతీలు ఎస్టీలకు రిజర్వ్ కాగా 10 పంచాయతీలు జనరల్ క్యాటగిరి కింద రిజర్వ్ చేసారు. ఎస్సీలు, బిసిలకు ప్రత్యేకంగా సర్పంచ్ పదవుల కేటాయింపు జరగలేదు. మండలంలోని పడమటితండ, రాములుతండ, నాయకపల్లి, దుబ్బగూడెం, జంగుతండా గ్రామపంచాయతీలు అన్‌రిజర్వ్‌డ్ జనరల్‌కు కేటాయించగా కోబల్‌తండా, గుండెంగ, లక్ష్మీపురం, జగన్నాయకులగూడెం, తేజావత్ రాంసింగ్‌తండా గ్రామపంచాయతీలను జనరల్ మహిళకు కేటాయించారు. గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్ పదవిని గత ఎన్నికల్లో ఎస్టీ జనరల్‌కు కేటాయించగా ఇప్పుడు ఎస్టీ మహిళకు కేటాయించారు. పంచాయతిలోని 14 వార్డుల్లో 1,3,4,5,6,12,14వ వార్డులు జనరల్ క్యాటగిరికి కేటాయించగా 7 వార్డులు ఎస్టీలకు కేటాయించారు. ఎస్సీ, బిసి క్యాటగిరీలకు చెందిన ఆశావహులు ఎవరైనా ఉంటే జనరల్ క్యాటగిరిలో మాత్రమే పోటీ చేసే అవకాశం ఉందని చెప్పవచ్చు. పంచాయతి ఎన్నికల నగారా మోగడంతో వివిధ పార్టీల నుండి ఆశావహులు బరిలోకి దిగేందుకు సిద్దమవుతుండగా గెలుపు గుర్రాలను గుర్తించే దిశగా ఆయా పార్టీల నాయకత్వం కసరత్తుకు తెరలేపింది. మండలంలో రాజకీయంగా ప్రత్యేక పరిస్థితులు నెలకొని ఉన్న క్రమంలో పొత్తులు, ఎత్తులు, జిత్తులు ఏ విధంగా ఉండబోతున్నాయోనన్న ఆసక్తితో రాజకీయ పరిశీలకులు తమ దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గపోరును ఈ ఎన్నికల్లో ఎలా సమన్వయం చేసుకొని ముందుకు వెళతారోనన్న అంశంపై కూడా సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది.




## ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ పై అవగాహన అదస్సు

కొత్తగూడ నవంబర్ 25 ప్రభాత వార్త :



ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నాన్ బోర్డర్స్ గా 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుకుంటున్న ఎస్సి విద్యార్థులకు 202526 సంవత్సరానికి ప్రభుత్వం స్కాలర్షిప్ అందిస్తున్నది. అట్టి విషయం గురించి ప్రధానోపాధ్యాయులకు కొత్తగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కల్పించడం జరిగింది. పూర్తి చేసిన ఆన్లైన్ దరఖాస్తులను వారం రోజుల్లో జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజిని, మండల విద్యా శాఖాధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ, ప్రధానోపాధ్యాయులు మల్లెల సాంబయ్య, లలిత, కోటేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నమూనా గృహాన్ని లబ్ధిదారులకు చూపించాలి

కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవా
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన నమూనా గృహాన్ని చూపించాలని ఎం సిపిఐ మండల కార్యదర్శి మర్రిపల్లి యాదగిరి కోరారు. మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంసిపిఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి అన్నారు. ఒక్కో లబ్దిదారునికి ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తుండగా అప్పులు చేసి రూ.20లక్షల వరకు ఖర్చుపెడుతూ ఇంటిని నిర్మాణం చేస్తున్నారని, దీనివల్ల లబ్దిదారులు అప్పులపాలవుతున్నారని అన్నారు. ఇంటి నిర్మాణంపై అవగాహన లేకపోవడమేనని, నమూనా ఇందిరమ్మ ఇల్లును లబ్దిదారులకు చూపకపోవడంతో వారికి ఇష్టం వచ్చిన రీతిలో అధిక ఖర్చుతో ఇల్లు నిర్మించుకునేందుకు అప్పులు చేస్తున్నారని అన్నారు. రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంపికైన లబ్దిదారులకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇంటిని చూపి, అవే ప్రమాణాలతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కేసముద్రం ఎంపీడీవో క్రాంతికి మంగళవారం పార్టీ తరఫున వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు జాటోతు బిచ్యానాయక్, దయ్యాల కుమారస్వామి ఉన్నారు.

## విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ

గూడూరు, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సమీపంలోని తాళ్లపాటితండా గ్రామానికి చెందిన ధారావత్ శ్రీనివాస్ తన స్వంత డబ్బు వెచ్చించి టీ షర్టులు, టైలు, బెల్టులు ఉచితంగా అందజేసారు. ఈమేరకు మంగళవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు వాటిని పంపిణీ చేసారు. కార్యక్రమంలో హెచ్ఎం షాహీన్, ఉపాధ్యాయులు నిఖిల్, ఉమామహేశ్వరి, యశ్వంత్, సిఆర్పీ నరేష్, గ్రామస్తులు నవీన్, రమేష్, జగపతి, అనిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోనును బాధితువునికి అప్పగించిన సీఐ.పుల్యాల.కిషన్




నవంబర్25(ప్రభాతవార్త)
కాజీపేట్ మండల్‌మడికొండ పోలీస్ స్టేషనలో మొబైల్ ఫోన్ తప్పిపోయిందని బాధితుడు పోలీస్ స్టేషన్ ను సంప్రదించగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ట్రేస్ చేసి,అట్టి ఫోన్లను మడికొండ సీఐ.పుల్యాల.కిషన్ ఫోన్ ఎక్కా దుందో తెలుసుకుని స్వీకరించి మంగళవారం రోజున బాధితులకు అందించారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీస్ సేవలు అమోఘమని సంతోషం వ్యక్తం చేశారు.

## .నూతన,డిసిసి,అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్లు

నవంబర్25(ప్రభాతవార్త)
కాజిపేట్ మండల్‌వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇటీవల నూతనంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమితులైన ఇనగాల.రామరెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన 62,63డివిజన్ కార్పొరేటర్లు,జక్కుల.రవీందర్ యాదవ్,విజయ శ్రీ సయ్యద్ రజాలి తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,క్రాంతి భరత్,యూత్ కాంగ్రెస్ సయ్యద్ ఆసిఫ్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు బ్రేడ్,పండ్లు,పంపిణీ

నవంబర్25(ప్రభాతవార్త)కాజిపేట్
మండల్61వ డివిజన్ ప్రెసిడెంట్గజపాక.రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ నాయిని విశాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అమ్మ అనాథ ఆశ్రమంలో వృద్ధులకు బ్రేడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కార్యకర లు,అభిమానులు పాల్గొన్నారు.



## చిత్తశుద్ధితో విధులు నిర్వహించండి.

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



కేసముద్రం, నవంబర్ 25, ప్రభాతవార్త
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్, హాస్టల్ లను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ నాయక్ మంగళవారం సందర్శించారు. విద్యార్థినిలకు సరైన భోజనం అందించడం లేదని, కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమైన విషయమని, హాస్టల్ లో విద్యార్థినిలు ప్రశ్నిస్తే ఇష్టారీతిలో మాట్లాడుతూ తిడుతున్నారని అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే అధికారుల చిత్తశుద్ధి అనేది స్పష్టం అవుతున్నదని, రేపటి తరాలకు బంగారు భవిష్యత్తును అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హుస్సేన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు కేసముద్రం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్. పొదిళ్ల నరసింహారెడ్డి పార్టీ శ్రేణులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సేవే మనలక్ష్యం

**- అభివృద్ధిపథంలో దూసుకవెళ్లుతున్న జిల్లా**

**- ఎంపీ కడియం కావ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజలకు సేవచేయడమే మన ప్రధాన కర్తవ్యమని వరంగల్ ఎంపీ, దిశ కమిటీచైర్మన్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ఎంపీ కావ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన దిశా (జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ) సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్, డీసీపీ రాజమహేంద్రనాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ విద్య,వైద్యం, ఆరోగ్యం, జాతీయ రహదారుల విభాగం, రోడ్లభవనాలు తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం కేంద్రం పరిధిలోని పలుశాఖల పనితీరుపై చర్చించారు. ఈసందర్భంగా కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఉపాధిహామీ పని దినాలుపెంచే విధంగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని సూచించారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మండలానికి ఒక సోలార్ ప్లాంట్ జిల్లాలోని 12మండలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోని కనీసం ఒక్కరికి రెండు గేదెలు లేదా నాలుగు ఆవులు పంపిణి చేయాలని, దీనిద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. జనగామ జిల్లా పాలఉత్పత్తికి అనువైన వాతావరణం ఉంటుందని తెలిపారు.




**- ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి**

కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఉపాధి హామీ పనిదినాలుపెంచే విధంగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని సూచించారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మండలానికి ఒక సోలార్‌ప్లాంట్ జిల్లాలోని 12మండలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతీ గ్రామంలో స్వయంసహాయక సంఘాలలోని కనీసం ఒక్కరికి రెండు గేదెలు లేదా నాలుగు ఆవులు పంపిణి చేయాలని, దీనిద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. జనగామ జిల్లా పాలఉత్పత్తికి అనువైన వాతావరణం ఉంటుందని తెలిపారు. మండలసమాఖ్యల ద్వారా పిండి వంటల కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. దింతో

**అనుసంధానం చేయాలి..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జిల్లాలో జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసేదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

**- కెరీర్‌కు అవసరమయ్యే శిక్షణను అందిస్తున్నాం..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేసేందుకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా వివరించారు. దిక్సూచి అనే కార్యక్రమాన్ని చేపట్టి.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసంకృషి చేస్తున్నామన్నారు. కేవలం విద్యలోనే కాక క్రీడల్లో, సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్‌లో వారి కెరిర్‌కి అవసరమయ్యే ప్రధాన అంశాల్లో ప్రతిరోజు దిక్సూచి అనే పిరియడ్ ద్వారా వారికి శిక్షణను అందిస్తున్నామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్‌లో మెలుకువలపైన నెలరోజులపాటు టీచర్‌లకు ఆన్లైన్‌లో శిక్షణ ఇప్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై హెల్త్ కార్డులను అందించి స్పెషల్ డ్రైవ్ ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేసి అన్ని టెస్టుల నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యంపై వారి తల్లిదండ్రులకు ఒక భరోసా ఇస్తున్నామన్నారు. రక్త హీనతని అరికట్టెందుకు టీచర్ల ముందే పిల్లలు అనేమియా టాబ్లెట్ వేసుకునేలా తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో వసంత, దిశా కమిటీ సభ్యులు మాధవి, వివిధ శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

**- ఎంపీ కడియం కావ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్టేషన్‌ఘనపూర్‌లోని ఎస్ కన్వేన్షన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరయ్యారు. ఈసందర్భంగా స్వయం సహాయక సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థికఅభివృద్ధికి వడ్డీలేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలు బాగుంటేనే సమాజం బాగుటుందన్నారు. ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటు వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మహిళలకు ఓర్పు, నేర్పు, బాధ్యత చాలా ఎక్కువగా ఉంటుందని అందుకే ప్రభుత్వం ప్రతీ అభివృద్ధి కార్యక్రమాలలో మహిళలకే పెద్దపీట వేస్తుందన్నారు. జిల్లాల్లో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అన్ని ఉత్సాహంగా జరుగుతున్నాయన్నారు.

**- రూ.20.45కోట్లు వడ్డీలేని రుణాలు విడుదల..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

నియోజకవర్గంలోని ఏడు మండలాల యందు డిసెంబర్ 2023 నుండి జూలై 2025 వరకు నాలుగు విడతలలో 5621 సంఘాలకు 20.45కోట్లు వడ్డీలేని రుణాలు విడుదల అయ్యాయన్నారు. మహిళలకి ఎన్నో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నదని, ప్రభుత్వం అందిస్తున్న చేయుతను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డీఓ వెంకన్న, డిఆర్డీఓ వసంత, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# భద్రతా వలయంలో కర్రిగుట్టలు

**నూతన బేస్ క్యాంపుల నిర్మాణం**

**సులభతరం కానున్న సెర్చ్ ఆపరేషన్**

**మావోయిస్టుల మనుగడ**

**ప్రశ్నార్థకం..**

ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త

చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురులేని శక్తుగా ఏకచక్రాదిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి. కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్దంగా అడుగులు వేసింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాలలో ప్రతి మూడు కిలోమీటర్ల కు ఫార్వడింగ్ ఆపరేషన్ బేస్ (ఎఫ్ ఓ బి)లను ఏర్పాటు చేసారు. ఆయా క్యాంపుల ద్వారా నిత్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతలైన అబూజ్ మఢ్ నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో వరుస సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. మరోవైపు తెలంగాణా సరిహద్దు ప్రాంతాలలో బేస్ ల ఏర్పాటు చేసి మావోయిస్టులపై ముప్పేట దాడిచేసారు. ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరిగి అనేక మంది మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు అగ్రనేతలు మృతిచెందారు. ఉద్యమాన్ని నడిపించే ముఖ్యనేత నంబాల వంటి నాయకులు మృతిచెందారు. ఇక ఒకే ఒక్క షెల్టర్ జోన్ గా ఉన్న కర్రిగుట్టల్లో మావోయిస్టు నేతలు కేడర్ తలదాచుకోవాల్సిన పరిస్దితులు ఉత్పన్న అవ్వడంతో ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టారు.

**ఆపరేషన్ కర్రిగుట్టలు**

మావోయిస్టులే లక్షంగా చేసుకోని కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. కర్రిగుట్టలను టార్గట్ చేసి సిఆర్ పిఎఫ్ కోబ్రా డిఆర్జీ ఎస్టీఎఫ్ బలగాలు సూమారు మూడు రెండునెలలపాటు



10 వేల మంది భద్రతా బలగాలతో భారీ ఆపరేషన్ చేపట్టింది. కర్రిగుట్టలు 280 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం చత్తీస్‌గఢ్ తెలంగాణ రాష్రాలలో విస్తరించి ఉండటం నిటారైన గుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది. ఆపరేషన్ జరిగిన రెండు నెలలపాటు హెలికాప్టర్లు డ్రోన్లు ధర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధుని పద్దతిలో నిఘా ఉంచి ఆపరేషన్ నిర్వహించారు. ఆ ఆపరేషన్ వేసవికాలం కావడంతో అక్కడ కూబింగ్ భద్రతా బలహాలకు సవాల్ గా మారింది. ఎంతో మంది అనార్యంపాలైనా సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు. ఎన్ కౌంటర్లో ముప్పైకి పైగా మావోయిస్టులు మృతిచెందారు. ఆపరేషన్ కొనసాగుతుండగానే పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం దీంతో కర్రిగుట్టల్లో ఉన్న భద్రతా బలగాలను వెనక్కి రప్పించింది. దీని వలన మావోయిస్టులకు కొంత ఉపశమనం కలిగింది. కర్రిగుట్టల్లోని గుహల్లో దాగి ఉన్న నక్సల్స్ ఇక మనుగడ కష్టతరం అని భావించి లొంగుబాటు ఉపక్రమిజచారు. మరికొందరు అనేక ధఫల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో మృతిచెందగా కేంద్ర కమిటి సభ్యులు ఆశన్న మల్లోజులు రాష్ట్ర కమిటి సభ్యులు చంద్రన్న బండి ప్రకాష్ ఆజాద్ మరికొందరు ముఖ్యనేతలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు సభ్యులు భారీగా లొంగిపొయారు. అయితే ఆపరేషన్ కర్రిగుట్టల సమయంలో అక్కడ బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాధ్యపడలేదు. వర్షాకాలంలోను సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు సత్ఫలితాలు సాదించారు. కర్రిగుట్టలను షెల్టర్ జోన్ ఏర్పాటు చేసుకొని మరికొంత మంది మావోయిస్టులు ఉన్నారని వారిని సైతం కట్టడి చేసేందుకు నూతనంగా రెండు బేస్ ల నిర్మాణం చేపట్టగా నూతనంగా వాజేడులో మరో బేస్ ను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం ఆయా బేస్ ల ద్వారా కర్రిగుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు సులభతరం కాగా మావోయిస్టుల మనుగడ మరింత ప్రశ్నార్థకంగా మారనుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 30 నాటికి మావోయిస్టు రహిత దేశం చూస్తారని ప్రకటించిన గడువులోపే మావోల అంతం తప్పగా అన్న సందేహాలు విశ్లేషకుల్లో వ్యక్తం అవుతుండగా మావోల అంతం సాద్యంకాదని ఉద్యమానికి అంతం ఉండదని మారో మార్గంలో నూతన విప్లవానికి నాంది పలుకుందని మేధావి వర్గాల వాధనలు వినిపిస్తున్నారు. చత్తీస్‌గఢ్ అటవీప్రాంతంలో నిలవైవున్న అపార ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేసేందుకు అక్కడ అడ్డుగా ఉన్న నక్సల్స్ తొలగిస్తే ఖనిజ సంపద తరలింపుకు మార్గ సుగుమం అవుతుందని భావించి ఆపరేషన్ కగార్ లో భాగంగా ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టిందని మానవ హక్కులసంఘాల నేతలు మేధావి వర్గాల వాధన మరోవైపు ఇప్పటికే ఖనిజ సంపద తరలింపుకు భారీఎత్తున అడవుల్లో యంత్రాలకు చెప్పారని పచ్చని అడవితల్లి ఎర్రనేలగా మారుతుందని సోషల్ మీడియా విషయం చక్కర్లు కొడుతుంది. ఏది ఏమైనప్పటికీ అపరేషన్ కర్రిగుట్టలతో మావోయిస్టుల మనుగడ మరింత కష్టతరం కానుంది.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఆందోళనను జయప్రదం చేయండి.

**టి యు సి ఐ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి**

**నవంబర్ 25, ప్రభాతవార్త,**

హన్మకొండ టౌన్ :భారతదేశ వ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ట్రేడ్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి రవి అన్నారు. హనుమకొండ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 26న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ సామ్రాజ్యవాద భహుళ జాతి కంపెనీలకు అనుకూలమైన లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు వే,తనాలు పెంచాలని లేదంటే సమ్మె చేస్తామని హక్కును రద్దు చేయడం కార్మిక వ్యతిరేకమైనదని అన్నారు. 300 మంది కార్మికులు ఉంటేనే నేటి లేబర్ కోడ్స్ వర్తిస్తాయని అంతకంటే తక్కువ ఉన్న కార్మికులను యజమానులు యదేచ్ఛగా దోపిడి చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వమే అనుమతి ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. అనేక వందల మంది కార్మికులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి రక్త తర్పణలతో



సాధించుకున్న హక్కుల చట్టాలను ఎలాంటి చర్చ లేకుండా బిజెపి మెజారిటీ పేరుతో ఆమోదించటం భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అన్నారు. కనీస వేతనాలు అమలు కాకుండా కార్మికులకు శ్రమ దోపిడీకి గురవుతుంటే నివారించడానికి పటిష్టమైన చట్టాలను రూపొందించాల్సిన ప్రభుత్వం పెట్టుబడిదారుల కొమ్ము కాయటం దేశ ద్రోహంతో సమానమని అన్నారు. నేడు నవంబర్ 26న దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని లేబర్ కోడ్స్ రద్దు వరకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ ఢిల్లీ లో 13 నెలల రైతాంగ మహత్తర పోరాటం తర్వాత రద్దు చేసిన చట్టాలకు దొడ్డి దారిన అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక కర్షక ఐక్యతతో ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. టీయుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి అర్షం అశోక్ అధ్యక్షత వహించగా పి శంకరయ్య, వి. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవికుమార్, నాగరాజు, పరమేష్ సన్నీ, నాగేష్, శ్రీనివాస్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ మానవత్వం

**.నవంబర్25(ప్రభాతవార్త)కాజిపేట్**

మండల్ మానవసేవే మాధవసేవ అవసరార్థులకు సేవ చేయడం మాధవ సేవ అవుతుంది. సాటివారికి సాయపడి,మానవత్వం కలవారిగా నిరూపించుకున్న వారేమహనీయులవుతారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుని సకాలంలో వైద్య సహాయం అందేలా చేసి మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ మానవత్వం,చాటుకున్నారు.మంగళవారం రోజు మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వద్దకుల.శశాంక్,సాయిరాంఅను ఇద్దరు,వ్యక్తులు(ఏపీ29బిడబ్ల్యు8303)అను బైక్ మీద వెళ్తు అనుకోకుండా డివైడర్ మీద పడిపోగా బైక్ నడుపుచున్న ఆకుల.శశాంక్ తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్త స్రావం జరిగి ఎడమ చేయి కూడా విరగడంతో ఆపస్మరక స్థితికి చేరుకోగా అట్టి సమాచారం తెలుసుకున్న మడికొండ పోలీస్ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ తన సిబ్బంది తో పాటు హుటాహుటిన అక్కడికి చేరుకొని అతని బందువులకు సమాచారం అందించి అంబులెన్సు రావడం ఆలస్యం కావడంతో వెంటనే పోలీస్ వాహనంలోనే భాధితుడిని రోహిణి ఆసుపత్రికి తరలించారు.వైద్య సహాయం సకాలంలో పోలీస్ వారు స్పందించి భాధితుడిని ఆసుపత్రి కి తరలించడంతో అక్కడ ఉన్న ప్రజలందరూ పోలీస్ వారిని అభినందించారు.

## సూర్యచంద్ర పరస్పర సహకార పొదుపు పరపతి సంఘం వార్షికోత్సవ

**నవంబర్25(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్,సూర్యచంద్ర పరస్పర సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్,ఆధ్వర్యంలో విష్ణుపురి,కాజీపేట వార్షికోత్సవ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ ఈ సందర్భంగా మహిళా సోదరీమణులకు వార్షికోత్సవ మహాసభ శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ సంఘం అందిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలి,అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సి ఓ,శ్రీనివాస్,ఆర్.పి,బైరి.దివ్య,ఓ.బి లు, మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు ఎంపికైన దేవర కార్తీక్

**ధర్మసాగర్ నవంబర్ 25 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన దేవర కార్తీక్ హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచి సీనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ టి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 28 నుండి 30 వరకు ఆదిలాబాద్ లో జరిగే సీనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో



పాల్గొంటాడని తెలిపారు.కార్తీక్ సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల సాఫ్ట్ బాల్ కోచ్ వినయ్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.సీనియర్ సాఫ్ట్బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అవ్వాలని జిల్లాకు గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షి ంచారు.

## లక్నవరం తైబందీ ప్రకటించాలి

**లక్నవరం చెరువులో 33 ఫీట్ల నీరు ఉంది**

**ఈ సంవత్సరం యాసంగి, వర్షాకాలం వర్షాలతో రైతులు పూర్తిగా నష్టపోయారు**



**గోవిందరావుపేట ప్రభాతవా**

నేటికీ లక్నవరం చెరువులో 33 ఫీట్ల నీరు ఉందని, ఈ సంవత్సరంలో అకాల వర్షంతో యాసంగి, వరి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యా అని, వర్షాకాలం వర్షాలు అధికంగా కురవడంతో వరి పంటలు దిగుబడి రాక రైతులు పూర్తిగా నష్టపోయారని, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వం యాసంగి పంటలో సర్వే చేసిన ప్రకారంగా ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం లోని,పసర గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, లక్నవరం చెరువు కింద తైబందిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరము లక్నవరం చెరువు కింద అధిక వర్షాలతో పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయని, ఎకరాకు 20 బస్తాలు కూడా అంటే 14,15 కింటాలు రావడంలేదని పేర్కొన్నారు. గత సంవత్సరం రబీలో వడగండ్ల వాళ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ఇప్పటికే చెరువులో నీరు 33 ఫీట్లు నీరు నిల్వ ఉన్నాయి ఈ సంవత్సరము సుమారు 6,500 ఎకరాల దాకా ఇచ్చే అవకాశం ఉన్నది. తైబంది ముందుగా ప్రకటిస్తే రైతులు అందుకు అనుగుణంగా రబీ సీజన్లో రైతులు పనులకు సిద్ధమవుతారని పేర్కొన్నారు అధికారులు వెంటనే లక్నవరం టైబంది వెంటనేప్రకటించాలని రంగాపురం, కోట, శ్రీరామ్ పతి కాలువల పూర్తి ఆయకట్టుకు నీరందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి కాపకోటేశ్వరరావు సామ శ్రీనివాస్ రెడ్డి ఖ్యాతం సూర్యనారాయణ బానోతు మంక్తియా నాయక్ కన్నోజు సదానందం తదితరులు పాల్గొన్నారు

## నాయిని.విశాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

**నవంబర్25(ప్రభాతవార్త)**

కాజిపేట్ మండల్వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమారుడు నాయిని.విశాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాజీపేట బాపూజీ నగర్ 47 వ డివిజన్ లోని జయలక్ష్మి ్మ హాస్పిటల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి.మనోహర్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.పసునూరి.మనోహర్ మాట్లాడుతూ,నాయిని.రాజేందర్ రెడ్డి అన్నగారు తన కుమారుని జ్ఞాపకార్థం ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు,నిర్వహించారు.విశాల్ రెడ్డి లోకాన్ని విడిచిపెట్టిన వారి ఆత్మ శాంతి కొరకు విశాల్ రెడ్డి ట్రస్ట్ ద్వారా వారి జ్ఞాపకార్థం అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో జయలక్ష్మి ్మ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వేణుగోపాల్,హాస్పిటల్స్ కాంగ్రెస్ నాయకులు,గబ్బెట.ఎల్లేష్, కొమురవెల్లి,శ్రీనివాస్,బాదావత్.రాము,కేశ బోయిన.రమేష్ కుమార్,ఎర్ర.శ్రీనివాసరావు,పోడిశెట్టి.జార్జి,పోలివే ర.గోపి,నందిపాక,శంకర్,గాదే.సామేలు,సింగారపు.లక్ష్మీ ్మనారాయణ,ఆ తోని.తదితరులు హాజరై నాయిని విశాల్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించినారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆర్డీఎఫ్ విద్యార్థిని

**పర్వతగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త**

ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో నిర్వహించిన జోనల్ క్రీడా పోటీల్లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆర్ డి ఎఫ్ వనిత అచ్చుతాపై విద్యాలయ జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న గుగులోతు వెన్నెల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు బాలికల అండర్ 19 జట్టుకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. గుగులోతు వెన్నెల ప్రదర్శనను గుర్తించిన ఎంపిక కమిటీ ఈనెల 28 ,29 ,30వ తేదీలలో సిరిసిల్లలో జరుగుచున్న రాష్ట్రస్థాయి మీట్ కు ఎంపిక చేసింది. వెన్నెల కృషి ఆటపై ఉన్న పట్టుదల, అంకితభావంతో అత్యుత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాలని ప్రిన్సిపల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ రాజు, అకాడమిక్ హెడ్ ప్రవీణ్, ఏవో సతీష్, పి ఈ టి కోకిల మరియు అధ్యాపక బృందం జయశంకర్, ధన్య, శ్రీధర్, మహేశ్వర్, సంతోష్, సైదులు, శ్రీలత, గుంశావళి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ దే హవా కొనసాగుతోంది

**రామన్నపేట, నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేల ప్రకారం బి.ఆర్.ఎస్ పార్టీ దే హవా కొనసాగుతోందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టి ధైర్యం లేక ఎన్ని రోజులు కాలయాపన చేసిందని, స్వల్ప కాలంలో ఎక్కువ వ్యతిరేకత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూటగట్టుకున్నారని విమర్శించారు. బి.ఆర్.ఎస్ నాయకులకు ఉన్న అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని, ఈసారి స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే అత్యంత ప్రాధాన్యాతను కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోయామని ఇప్పటికే ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, గత పది ఏళ్లలో కె.సి.ఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మన పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెలరాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్కా మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుదీర్ బాబు, దోమల సతీష్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, బందెల యాదయ్య ,జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్కే చాంద్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బత్తుల వెంకటేశం, జంగిలి నరసింహ, బాలగోని నరసింహ, మంటి లింగస్వామి, కోళ్ల కిషన్, జాడ సంతోష్ ,బొడ్డు అలయ్య, పోతరాజు శంకరయ్య, ఆవుల నరేందర్, దాసరి శ్రవణ్, బండ శ్రీధర్ రెడ్డి ,ఆవుల శ్రీధర్, గర్దాసు విక్రం, గుండాల రాంబాబు, మామిళ్ళ అశోక్, బొల్లం సతీష్, పున్న వెంకటేశం, గంగుల రాఘవరెడ్డి, ముక్కామల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.